# ప్రజా గొంతుక

తెలుగు డిజిటల్ పత్రిక

ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ









తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంచిక :499 (కాంప్లిమెంటరీ కాపీ) పేజీలు : 12 శనివారం 12 అక్టోబర్ 2024

Digital Edition


# ఇందిరమ్మ కమిటీల ఏర్పాటుపై జీవో జారీ

## ప్రజా గొంతుక డెస్క్





ఇందిరమ్మ కమిటీల ఏర్పాటుపై తెలంగాణ ప్రభుత్వం శుక్రవారం జీవో జారీ చేసింది. పంచాయతీ, మున్సిపల్, వార్డు స్థాయిలో కమిటీలు ఏర్పాటు చేయాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఇందిరమ్మ కమిటీల ఏర్పాటుపై తెలంగాణ ప్రభుత్వం శుక్రవారం జీవో జారీ చేసింది. పంచాయతీ, మున్సిపల్, వార్డు స్థాయిలో కమిటీలు ఏర్పాటు చేయాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. గ్రామస్థాయిలో సర్పంచి లేదా ప్రత్యేక అధికారి, కౌన్సిలర్ లేదా కార్పొరేటర్ ఛైర్మన్ గా మున్సిపాలిటీ స్థాయిలో కమిటీని ఏర్పాటు చేయనున్నారు. పంచాయతీ కార్యదర్శి లేదా వార్డు ఆఫీసర్ ఇందిరమ్మ ఇళ్ల కమిటీ కన్వీనర్గా ఉంటారని జీవోలో ప్రభుత్వం పేర్కొంది. ఇద్దరు ఎస్ హెచీ గ్రూపు సభ్యులు, ముగ్గురు స్థానికులు కమిటీలో సభ్యులుగా ఉంటారు. అధికారులతో సమన్వయం చేసుకుంటూ కొనసాగనున్న ఈ కమిటీలు.. లబ్ధిదారులకు అవగాహన కల్పిస్తాయి. శనివారం నాటికి ఇందిరమ్మ కమిటీలు ఏర్పాటు చేయాలని కలెక్టర్లకు ఆదేశాలు జారీ అయ్యాయి. కమిటీల కోసం పేర్లు పంపాలని ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లను ప్రభుత్వం ఆదేశించింది.

# కొలువుల గురించి కేసీఆర్ ఎప్పుడైనా ఆలోచించారా?

## ప్రజా గొంతుక డెస్క్



తెలంగాణలో ఉన్న ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య అందించడమే ఈ ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి తెలిపారు.తెలంగాణాలో ఉన్న ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య అందించడమే ఈ ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి తెలిపారు. వైద్య సదుపాయాలను మెరుగుపరిచి ఆరోగ్య తెలంగాణను ఆవిష్కరిస్తామన్నారు. రంగారెడ్డి జిల్లా షాద్నగర్ నియోజకవర్గ పరిధిలోని కొందుర్గులో యంగ్ ఇండియా సమీకృత గురుకుల పాఠశాల నిర్మాణానికి సీఎం శంకుస్థాపన చేశారు. ఒక్కో స్కూల్ భవనాన్ని రూ.25 కోట్లతో 150 ఎకరాల్లో నిర్మిస్తున్నట్టు చెప్పారు. ఈ సందర్భంగా కొందుర్గులో ఏర్పాటు చేసిన సభలో సీఎం మాట్లాడారు. చదువుకున్న విద్యార్థుల కొలువుల గురించి కేసీఆర్ ఎప్పుడైనా ఆలోచించారా? అని ప్రశ్నించారు. పేదలంతా గొర్రెలు, బర్రెలు, చేపలు పెంచుకుంటూ బతకాలని కేసీఆర్ భావించారని విమర్శించారు."కాంగ్రెస్ పార్టీ అందరి పార్టీ, ఇది పేదల ప్రభుత్వం. లోక్సభ ఎన్నికల్లో భారాసకు సున్నా సీట్లు వచ్చినా.. వారి ఆలోచనా విధానం మారలేదు. కేసీఆర్ గురుకుల పాఠశాలలకు ఎక్కడా సరైన భవనాలు నిర్మించలేదు. పేద విద్యార్థులు, చదువుకునే బడులు, హాస్టళు, గురుకుల పాఠశాలలను పట్టించుకోలేదు. భారాసకు మాత్రం 33 జిల్లాల్లో పార్టీ కార్యాలయాలు నిర్మించుకున్నారు. చదువుకునే విద్యార్థులను కూడా కేసీఆర్ కులాల వారీగా విభజించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ అంటూ వేర్వేరుగా గురుకులాలు పెట్టారు. గత ప్రభుత్వం 5వేల ప్రభుత్వ పాఠశాలలను మూసివేసింది. దీంతో గ్రామీణ ప్రాంత విద్యార్థులు విద్యకు దూరం అవుతున్నారు. కొన్నేళ్లుగా బదిలీలు, పదోన్నతులు లేకపోవడంతో టీచర్లలో అసహనం ఏర్పడింది. ఈ ప్రభుత్వం 21వేల మంది టీచర్లకు పదోన్నతులు ఇచ్చి ఒక నమ్మకం కలిగించింది" అని సీఎం వివరించారు.

# డీఎస్పీగా మహ్మద్ సిరాజ్ బాధ్యతలు

## ప్రజా గొంతుక డెస్క్



డీఎస్పీగా టీమిండియా క్రికెటర్ మహ్మద్ సిరాజ్ బాధ్యతలు స్వీకరించారు. శుక్రవారం తెలంగాణ డీజీపీకి రిపోర్టు చేసిన తర్వాత.. సిరాజ్ అధికారికంగా డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్గా బాధ్యతలు స్వీకరించారు. సిరాజ్కు గ్రూప్-1 స్థాయి ఉద్యోగం ఇస్తామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గతంలో ప్రకటించిన సంగతి తెలిసిందే. తాజాగా, మహ్మద్ సిరాజ్ డీఎస్పీగా బాధ్యతలు స్వీకరించారు.టీమిండియా టీ20 వరల్డ్ కప్ గెలిచిన జట్టులో హైదరాబాద్కు చెందిన స్టార్ బౌలర్ సిరాజ్ కూడా సభ్యుడిగా ఉన్నారు. ఆ తర్వాత హైదరాబాద్కు వచ్చిన సిరాజ్ సీఎం రేవంత్ రెడ్డిని కలిశారు. ఈ సందర్భంగా.. సిరాజ్కు క్రికెటర్ మహ్మద్ సిరాజ్కు తెలంగాణ ప్రభుత్వం జూబ్లీహిల్స్లో 600చదరపు గజాల స్థలాన్ని కేటాయించింది.అంతర్జాతీయ క్రికెట్లో భారత దేశానికి, మన తెలంగాణ రాష్ట్రానికి గొప్ప పేరు, గౌరవాన్ని తెచ్చిన సిరాజ్ను ముఖ్యమంత్రి అభినందించారు. ఈ క్రమంలో సిరాజ్కు ఇంటి స్థలం, ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని నిర్ణయించారు.

# అనంత గడ్డ పైకి కియా..

## ప్రజా గొంతుక డెస్క్




పంట పండని ప్రాంతంలోనూ కార్లు పరిగెత్తించిన ఘనత సీఎం చంద్రబాబుదని మంత్రి లోకేశ్ తెలిపారు. మంగళగిరి పరిధిలోని కియా కార్ల షోరూమ్ను ప్రారంభించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. ఇది ప్రారంభం మాత్రమేనని.. భవిష్యత్తులో మరిన్ని పరిశ్రమలు వస్తాయన్నారు. కరవు ప్రాంతం అనంత గడ్డ పైకి కియా రావడానికి చంద్రబాబు కారణమని చెప్పారు.టీసీఎస్ను ఒప్పించి పెట్టుబడులు తేవడంతోనే సంతృప్తి చెందలేదు. ఇచ్చిన హామీ మేరకు 20 లక్షల ఉద్యోగాలు కల్పించి తీరుతాం. దేశంలో ఎక్కడ కియా కారు కనిపించినా మేడిన్ ఆంధ్రా అంటున్నారు. కియా వల్ల అనంతపురం జిల్లాలో తలసరి ఆదాయం గణనీయంగా పెరిగింది. విజన్ ఉన్న నాయకుడికి.. విజన్ లేని నాయకుడికి మధ్య తేడా గుర్తించాలి. పెద్ద పరిశ్రమలను ఒప్పించి రాష్ట్రానికి తెస్తున్నాం. చిన్న పరిశ్రమలనూ ప్రోత్సహిస్తూ ఉపాధి కల్పనకు కృషి చేస్తున్నాం" అని లోకేశ్ తెలిపారు. రోజుకు 70 కార్ల సర్వీస్ చేసేలా ఆధునిక వసతులతో ఇక్కడ కియా షోరూమ్ ఏర్పాటు చేశారు. ప్రారంభోత్సవంలో మంత్రులు మండిపల్లి రామ్ ప్రసాద్, పార్థసారథి, ఎంపీ కేశినేని శివనాథ్ తదితరులు పాల్గొన్నారు.

# పేద విద్యార్థులకు అంతర్జాతీయ స్థాయి విద్య

## ప్రజా గొంతుక డెస్క్



పేద విద్యార్థులకు అంతర్జాతీయ స్థాయి నాణ్యతతో కూడిన విద్యను అందించాలన్న లక్ష్యంతో సమీకృత గురుకులాల నిర్మాణానికి తెలంగాణ ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. తొలిదశలో 28 నియోజకవర్గాల్లో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ను తీసుకురావాలని సీఎం రేవంత్ నిర్ణయించారు. ప్రస్తుతం ఉన్న గురుకులాలను కొనసాగిస్తూనే.. అత్యాధునిక వసతులతో సమీకృత భవనాలను నిర్మించే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోంది. దీనిలో భాగంగా కొడంగల్, మధిర, హుస్నాబాద్, నల్లగొండ, హుజూర్నగర్, మంథని, ములుగు, పాలేరు, ఖమ్మం, వరంగల్, కొల్లాపూర్, అందోల్, చాంద్రాయణగుట్ట, మంచిర్యాల, భూపాలపల్లి, అచ్చంపేట, స్టేషన్ ఘన్పూ ి తుంగతుర్తి, మునుగోడు, చెన్నూరు, షాద్నగర్, జడ్చర్ల, పరకాల, నారాయణఖేడ్, దేవరకద్ర, నాగర్కర్నూలు, మానకొండూరు, నర్సంపేటలో సమీకృత భవనాలను నిర్మించనుంది

# తెలంగాణకు గుండు సున్నా

## ప్రజా గొంతుక డెస్క్



కాంగ్రెస్, బీజేపీపై మాజీమంత్రి హరీష్ రావు సెటైర్లు వేశారు. మరోసారి తెలంగాణకు గుండు సున్న సాధించారని ఎద్దేవా చేశారు. పక్కనున్న ఏపీకి కేంద్రం నిధులు ఇస్తుంటే.. తెలంగాణకు చెందిన కాంగ్రెస్, బీజేపీ ఎంపీలు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. బీఆర్ఎస్ ఎంపీలు ఉండే పరిస్థితి వేరేలా ఉండేదన్నారు.కాంగ్రెస్, భారతీయ జనతా పార్టీ ఎంపీలపై మాజీమంత్రి హరీష్ రావు విమర్శలు గుప్పించారు. కేంద్రం పక్కనున్న ఆంధ్రప్రదేశ్కు నిధులు మంజూరు చేస్తుంటే.. తెలంగాణకు ఏం సాధిస్తున్నారని ప్రశ్నించారు. బీఆర్ఎస్ ఎంపీలు పార్లమెంట్లో ఉంటే.. తెలంగాణకు నిధులు సాధించేవారని వ్యాఖ్యానించారు. తెలంగాణకు నిధులు తీసుకురావడంలో కాంగ్రెస్, బీజేపీలు విఫలమయ్యాయని ట్వీట్ చేశారు.మరోసారి తెలంగాణకు గుండు సున్నా. గోదావరి పుష్కరాల కోసం కేంద్రం ఆంధ్రప్రదేశ్కి రూ.100 కోట్ల నిధులు ఇచ్చింది. కానీ తెలంగాణకు గుండు సున్న ఇచ్చింది. తెలంగాణకు రావాల్సిన నిధుల కోసం పోరాడడంలో బీజేపీ, కాంగ్రెస్ ఘోరంగా విఫలమయ్యాయి. మన రాష్ట్రంలో 8 మంది బీజేపీ ఎంపీలు, ఇద్దరు కేంద్ర మంత్రులు ఉన్న.. ఒక్క రూపాయి కూడా కేంద్రం తెలంగాణకు ఇవ్వలేదు' అని హరీష్ రావు వ్యాఖ్యానించారు.'ఆంధ్రప్రదేశ్కు ప్రత్యేక నిధుల కింద రూ. 15 వేల కోట్లు మంజూరు కాగా.. తెలంగాణకు మాత్రం దక్కింది గుండు సున్న. లోక్సభలో బీఆర్ఎస్ బలమైన స్థానంలో ఉండి ఉంటే.. ఈ అన్యాయాన్ని మేము సహించేవాళ్లము కాదు' అని హరీష్ రావు ట్వీట్ చేశారు. హరీష్ రావు చేసిన ట్వీట్ ఇప్పుడు తెలంగాణ రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది. తెలంగాణను ఏపీతో పోల్చడంపై చర్చ జరుగుతోంది. కాంగ్రెస్, బీజేపీ వాళ్లు దీన్ని వ్యతిరేకిస్తుంటే.. బీఆర్ఎస్ సోషల్ మీడియా క్యాడర్ సపోర్ట్ చేస్తోంది.

# పెండింగ్ బిల్లును విడుదల చేయాలి : తపస్.

మెదక్. ప్రజా గొంతుక న్యూస్, అక్టోబర్ 11:



వివిధ ఎస్ టీ ఓ లలో మరియు డి టీ ఓ పరిధిలో ఈ కుబేర్ లో పెండింగ్ లో ఉన్న బిల్లుల మంజూరుకు కృషి చేయాలని డిటిఓ ఆఫీసులోని సీనియర్ అధికారికి వినతి పత్రం ఇచ్చిన తపస్ బృందం. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా తపస్ ప్రధాన కార్యదర్శి చల్లా లక్ష్మణ్, మెదక్ డివిజన్ ఇంచార్జి మార్గం రాజు, మెదక్ జిల్లా ఉపాధ్యక్షులు మాధవరెడ్డి, తిరునగిరి నరసింహులు, దేవానంద్, జిల్లా కార్యదర్శి అల్లం ఆంజనేయులు, మెదక్, మాసాయిపేట,కొల్చారాం మండలాల అధ్యక్షులు నరేందర్, రంగారెడ్డి,సిద్ధిరాములు ,మెదక్ మండల ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# విజయదశమి అంటేనే విజయం



## తెలంగాణ స్టేట్ సెక్రటేరియట్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ ప్రేమ్

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి :-

విజయదశమి అంటేనే విజయం అని రాష్ట్ర ప్రజలకు దసరా పండుగ శుభాకాంక్షలు తెలంగాణ స్టేట్ సెక్రటేరియట్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ ప్రేమ్ తెలిపారు. శుక్రవారం నాడు ప్రకటనలో మాట్లాడుతూ దసరా (విజయ దశమి) పండగ అనగా విజయానికి ప్రతీకగా నిలుస్తుంది అని తెలంగాణ స్టేట్ సెక్రటేరియట్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ ప్రేమ్ తెలిపినారు. దేవీ శరన్నవరాత్రులను పురస్కరించుకొని తొమ్మిది రోజుల పాటు దుర్గామాతను వివిధ అలంకరణలో పూజలు చేసి ఉపవాసదీక్షలు చేస్తారని అనంతరం విజయదశమి (దసరా) రోజున అమ్మవారికి ప్రత్యేక పూజలు చేస్తారని భక్తిభావాలు విరసిల్లేలా ఈ పండగను జరుపుకోవడం ఎంతో శుభపరిణామమని అయన అన్నారు. రాష్ట్రంలో ప్రజలందరూ దసరా పండగను ప్రతి ఒక్కరూ ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలని, రాష్ట్రంలో ప్రజలందరూ విజయాలు కలగాలని తెలంగాణ స్టేట్ సెక్రటేరియట్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ ప్రేమ్ ఆకాంక్షించారు.

# ముఖ్యమంత్రి పర్యటనకు అధికారులు సంసిద్ధంగా ఉండాలి

ముఖ్యమంత్రి హోదాలో తొలిసారిగా కొండారెడ్డిపల్లి గ్రామానికి రాక

జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :- ముఖ్యమంత్రి పర్యటనకు అధికారులు అప్రమత్తంగా ఉంటూ ఏర్పాట్లు పకడ్బందీగా నిర్వహించాలి.



ముఖ్యమంత్రి భద్రతా సిబ్బందితో కలిసి అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవ పనులను పర్యవేక్షించిన జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేడు దసరా పండుగ రోజున ముఖ్యమంత్రి హోదాలో తొలిసారిగా కొండారెడ్డిపల్లి గ్రామానికి వస్తున్న సందర్భాన్ని పురస్కరించుకొని సంబంధిత శాఖల అధికారులందరూ అప్రమత్తంగా ఉంటూ అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. శుక్రవారం నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గంలో గల వంగూరు మండలం కొండారెడ్డిపల్లి గ్రామంలోని గ్రామపంచాయతీ భవనం నందు ముఖ్యమంత్రి భద్రతా సిబ్బంది జిల్లా ఎస్పీ,అదనపు కలెక్టర్ దేవ సహాయం,అధికారులతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి పర్యటనకు ప్రతి విభాగానికి ఒక అధికారిని నియమిస్తూ ఏర్పాట్లను పర్యవేక్షించేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు. రోడ్లు మరమ్మత్తులు, రెడ్ కార్పెట్లు, నిరంతరాయ విద్యుత్తు, పుష్పలంకారణ, వైద్య శిబిరాలు, అంబులెన్సు, సీటింగ్, మొబైల్ టాయిలెట్స్, పాసులు వంటి ఏర్పాట్లను సంబంధిత శాఖల అధికారులు సమన్వయం చేస్తుకుంటూ సకాలంలో పనులు పూర్తి చేయాలని కలెక్టరు ఆదేశించారు. అధికారులను సమన్వయం చేస్తుకుంటూ ఏర్పాట్లను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఏలాంటి సమస్యలు తలెత్తకుండా ఏర్పాట్లను పరిశీలిస్తూ పూర్తి చేయాలని సంబంధిత శాఖల అధికారులకు కలెక్టరు తెలిపారు. ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా జిల్లా అధికార యంత్రాంగం అవసరమైన జాగ్రత్తలు, చర్యలు తీసుకోవాలని అలాగే ముఖ్యమంత్రి తిరిగి వెళ్ళే వరకు అప్రమత్తంగా ఉండాలని అధికారులకు అవసరమైన సూచనలు, ఆదేశాలు జారీ చేశారు.గ్రామంలో ముఖ్యమంత్రి ప్రారంభించే అభివృద్ధి పనులను కలెక్టర్ అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి అనంతరం కలెక్టర్ ఆయా శాఖల అధికారులకు దిశా నిర్దేశం చేస్తూ పలు రకాల సూచనలు సలహాలను అందజేశారు.

# దుర్గామాత ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి

ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట



:దుర్గామాత ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గండూరి ప్రకాష్ అన్నారు.జిల్లా కేంద్రంలోని నెహ్రూ నగర్ లో సిద్దార్థ స్కూల్ సమీపంలో త్రిశూల్ యూత్ వారు నెలకొల్పిన దుర్గామాత విగ్రహం వద్ద మున్సిపల్ కో ఆప్షన్ మెంబర్ బత్తుల ఝాన్సీలక్ష్మీ రమేష్ అధ్వర్యంలో అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని అన్నారు.ప్రజలందరికీ దసరా శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం బత్తుల ఝాన్సీలక్ష్మీ రమేష్ కుమారుడు ధనుష్ జన్మదిన సందర్భంగా కేక్ కటింగ్ చేయించి జన్మదిన శభాకాంక్షలు చెప్పారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మోత్కూరి సందీప్, ఎలుగురి రామ్మూర్తి, హరీష్ , కమిటీ సభ్యులు పారెపల్లి అజయ్, నిఖిల్, రాజు, వేణు,లోకేష్, సాయి తేజ, ఆరిఫ్ ఈశ్వర్, మహేష్, ఉమేష్,మాధవ్ తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యసభ సభ్యులు డాక్టర్ అభిషేక్ మను సింఘ్వీకి ఘన సత్కారం.






## హాజరైన ఆల్ ఇండియా వైశ్య ఫెడరేషన్ జాతీయ కార్యదర్శి కైలాష్ రామ్ చందర్ గుప్త. మరియు మెదక్ జిల్లా కాంగ్రెస్ నాయకులు.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, అక్టోబర్ 11:

ఇటీవల రాజ్యసభ సభ్యులుగా నియమితులైన డాక్టర్ అభిషేక్ మను సింఘ్వీకి హైదరాబాదులోని హోటల్ తాజ్ కృష్ణ లో ఘనంగా అభినందన సభ జరిగింది. ఆల్ ఇండియా వైశ్య ఫెడరేషన్ చైర్మన్ డాక్టర్ గిరీష్ కుమార్ సంఘి ఆధ్వర్యంలో జరిగిన సత్కార కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క తెలంగాణ రాష్ట్రం నలువైపుల నుంచి ఆల్ ఇండియా వైశ్య ఫెడరేషన్ ప్రతినిధులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, అభిమానులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా వైశ్య ఫెడరేషన్ జాతీయ కార్యదర్శి కైలాస్ రామచందర్ గుప్త హాజరై ఘనంగా సత్కరించారు. అదేవిధంగా మెదక్ జిల్లా కాంగ్రెస్ నాయకులు సర్పంచ్ బుడ్డ భాగ్యరాజ్, డాక్టర్ అప్సర్, దొంతి యాదగిరి, తాటి విశ్వనాథ్, బలరాం రెడ్డి లతో పాటు పలువురు హాజరయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ అభిషేక్ మను సింఘ్వీకి బొకే ఇచ్చి శాలువా కప్పి ఘనంగా సత్కరించారు.

# చెడుపై మంచి సాధించిన విజయమే విజయదశమి

తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ విజయదశమి శుభాకాంక్షలు

సూర్యాపేట జిల్లా రియల్ ఎస్టేట్ వ్యాపార అసోసియేషన్ అధ్యక్షులు పంతంగి వీరస్వామి గౌడ్



ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట: చెడుపై మంచి సాధించిన విజయమే విజయదశమి వేదికగా ప్రాచుర్యంలోకి వచ్చిందని తెలంగాణ జై గౌడ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తెలంగాణ సామాజిక ఉద్యమకారుడు సూర్యాపేట జిల్లా రియల్ ఎస్టేట్ వ్యాపార అసోసియేషన్ అధ్యక్షుడు సావిత్రిబాయి పూలే జాతీయ విశిష్ట సేవా అవార్డు గ్రహీత పంతంగి వీరస్వామి గౌడ్ అన్నారు. శుక్రవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో తన రియల్ ఎస్టేట్ వ్యాపార అసోసియేషన్ తన కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. చరిత్ర ఇతిహాసాలు పురాణాల ఆధారంగా చెడుపై మంచి సాధించినందుకు సంకేతం గానే ప్రజలు విజయదశమి వేడుకలు జరుపుకుంటున్నారని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలు నవరాత్రిఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తూ దుర్గామాతకు ప్రత్యేక పూజలు చేయడం గొప్ప విషయం అన్నారు. సమాజం లో దైవ అనుగ్రహంతోనే మానవజాతి మనుగడ ఉంటుందని పంతంగి వీరస్వామి గౌడ్ అభిప్రాయపడ్డారు. తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలు ఉట్టిపడే విధంగా విజయదశమి వేడుకలు జరుపుకోవాలని సూచించారు. జమ్మి చెట్టు కొమ్మ పాలపిట్ట ల సాక్షిగా ప్రతి ఒక్క కుటుంబంలో ఆనందోత్సవాలు ఉండాలని కోరుకున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ విజయదశమి మరియు దీపావళి శుభాకాంక్షలు పంతంగి వీరస్వామి గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట పట్టణ రియల్ ఎస్టేట్ అధ్యక్షుడు జలగం సత్యం గౌడ్, జిల్లా గౌరవ సలహాదారుడు దేవత్ కిషన్ నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి వెన్న శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కోశాధికారి పాల సైదులు, పట్టణ గౌరవ సలదారుడు మాదిరెడ్డి గోపాల్ రెడ్డి, పట్టణ రియల్ ఎస్టేట్ కార్యదర్శి అయిత గాని మల్లయ్య గౌడ్, సహాయ కార్యదర్శి ఆకుల మారయ్య గౌడ్, పట్టణ రియల్ ఎస్టేట్ ఉపాధ్యక్షుడు ఖమ్మం పాటీ అంజయ్య గౌడ్, పట్టేటీ కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

# శంషాబాద్ లో నిర్వహించిన దుర్గామాత

## పూజలో పాల్గొన్న చేవెళ్ల ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి





హిందూ ధర్మం కోసం ప్రతీ ఒక్కరూ పాటుపడాలి కొండ విశ్వేశ్వర్ రెడ్డిఎంపీ, బిజెపి నాయకులకు చాలుతో సత్కరించిన బీజేవైఎం నాయకులు మేకల ఆనంద్ ముదిరాజ్ ప్రజా గొంతుక /రంగా రెడ్డి బ్యూరో

శంషాబాద్ లోని చేవెళ్ల ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి, శుక్రవారం శ్రీ దేవి నవరాత్రుల సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో దుర్గమాత అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు, మైలార్దేవరపల్లి కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా బిజెపి ఉపాధ్యక్షుడు నందకిషోర్ గుప్తా పాల్గొన్నారు.అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో కూడా పాల్గొన్న ఎంపీ, హిందూ ధర్మం కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలని పిలుపునిచ్చారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలపై సుఖసంతోషాలు, పాడిపంటలు అధికమవాలని ఆకాంక్షించారు.డాక్టర్ ప్రేమ్ రాజ్ కూడా ఈ కార్యక్రమంలో పాల్గొని దుర్గామాతను దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయనకు ఘనస్వాగతం మర్యాదలతో సత్కరించారు.ఈ సందర్భంగా డాక్టర్ ప్రేమ్ రాజ్, తెలంగాణ రాష్ట్రంలో ప్రజలకు ఆయురారోగ్యాలు, ఐశ్వర్యాలు కోరుతూ దసరా శుభాకాంక్షలు తెలిపారు. విజయదశమి నవరాత్రి ఉత్సవాల్లో అమ్మవారి ప్రత్యేక అలంకరణలు భక్తులకు దర్శనమిస్తాయని, అందరూ భక్తి భావం మరియు ఆధ్యాత్మిక చింతనతో ఉండాలని ఆకాంక్షించారు.బీజేవైఎం నాయకులు మేకల ఆనంద్ ముదిరాజ్ కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు, ఎంపీని బిజెపి నాయకులు శాలువాతో సత్కరించారు.

# ఘనంగా జనగామ జిల్లా 9వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

జనగామ ఉద్యమకారులపై కేసులను ఏంటనే ఎత్తివేయాలి జనగామ అభివృద్ధికోసం మరోపోరాటం కు సిద్ధం
జనగామ జిల్లా స్ఫూర్తి స్థూపం నిర్మాణం జనగామ ఉద్యమ చరిత్ర పుస్తకం కోసం ఏకగ్రీవ తీర్మానం

ప్రజా గొంతుక ప్రతినిధి/జనగామ:



జనగామ జిల్లా 9వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జనగామ జిల్లా జెఏసి కన్వీనర్ మంగళంపల్లి రాజు అధ్యక్షతన ఉద్యమ స్ఫూర్తి స్థూపం వద్ద జాతీయ జెండా ఎగురవేసి ఘనంగా జిల్లా ఆవిర్భావ వేడుకలు ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి జిల్లా ఉద్యమకారులు, నాయకులు,ప్రజా సంఘాల నాయకులు,కవులు కళాకారులు హాజరయ్యారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఉద్యమకారులు మాట్లాడుతూ జిల్లా ఏర్పాటు కోసం ఉద్యమకారులు ఎన్నో త్యాగాలు, నిర్బంధాలు ఎదుర్కుంటూ ఉద్యమం చేశారని,జిల్లా ఏర్పడితే జనగామ అభివృద్ధి చెంది ఇక్కడి యువత భవిష్యత్తు బాగుపడుతుందని జిల్లా సాధిస్తే ఇక్కడి నాయకులు జనగామ అభివృద్ధిని పట్టించుకోలేదని, జనగామ అంటేనే పోరాటం, జనగామ అంటేనే ధిక్కారం అని ఇక్కడ మెడికల్ కాలేజి,నర్సింగ్ కాలేజి జెఏసి పోరాటంతోనే సాదించుకుందని తెలిపారు.రాబోవు కాలంలో జనగామ అభివృద్ధి కోసం జనగామ జెఏసి ఆధ్వర్యంలో పెద్ద పోరాటం చేస్తుందని ప్రకటించారు.ఈ కార్యక్రమంలో జెఏసి కన్వీనర్ మంగళంపల్లి రాజు, బారాస నాయకులు ధర్మపురి శ్రీనివాస్,సీపీఎం జిల్లా కార్యదర్శి కనకారెడ్డి,బూడిద గోపి,చరిత్ర పరిశోధకులు రెడ్డి రత్నాకర్ రెడ్డి,జరసం కవులు జి.కృష్ణ,పెట్లోజు సోమేశ్వర చారి,కాంగ్రెస్ నాయకులు జక్కుల వేణుమాధవ్,టీడీపీ నాయకులు బైరు బాబు,ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు రాగల్ల ఉపేందర్,ఎంఎస్పి జిల్లా కార్యదర్శి కిషోర్,జెఏసి నాయకులు తుంగ కౌశిక్,అబ్బాస్,మీసాల వెంకన్న,ఆసర్ల సుభాష్, %శ్రీ%ప్రభాకర్, యేతెందర్ స్వామి,బోట్ల సాయి, నోముల శ్రావణ్,జోగు ప్రకాష్,రంగు ప్రవీణ్,జయాల అరుణ్,సన్నీ,నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఆర్ఎస్ స్టోన్ మెటల్లో ఆయుధ,వాహన పూజ

చెడుపై మంచి సాధించిన విజయమే విజయదశమి
పరిగి నియోజకవర్గ ప్రజలందరికీ విజయదశమి శుభాకాంక్షలు బ్లాక్ బి అధ్యక్షులు కర్రె భరత్ కుమార్





కుల్కచర్ల,ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య): వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల పరిధిలోని ఘనపూర్ గేట్ సమీపంలో విజయదశమి ని పురస్కరించుకొని అంబేద్కర్ జాతీయ విశిష్ట సేవా అవార్డు గ్రహీత,పరిగి కాంగ్రెస్ బ్లాక్ బి,దళిత సంఘాల మండల అధ్యక్షులు కర్రె భరత్ కుమార్ యాజమాన్యంతో కలిసి ఎస్ఆర్ఎస్ స్టోన్ మెటల్లో ఇండస్ట్రీలో ఆయుధ,వాహన పూజను చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ చెడుపై మంచి సాధించిన విజయమే విజయదశమి వేదికగా ప్రాచుర్యంలోకి వచ్చిందని అన్నారు.చరిత్ర ఇతిహాసాలు పురాణాల ఆధారంగా చెడుపై మంచి సాధించినందుకు సంకేతం గానే ప్రజలు విజయదశమి వేడుకలు జరుపుకుంటున్నారని గుర్తు చేశారు.తెలంగాణ రాష్ట్ర ప్రజలు నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తూ దుర్గామాతకు ప్రత్యేక పూజలు చేయడం గొప్ప విషయం అన్నారు.సమాజంలో దైవ అనుగ్రహంతోనే మానవజాతి మనుగడ ఉంటుందని అభిప్రాయపడ్డారు.తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలు ఉట్టిపడే విధంగా విజయదశమి వేడుకలు ప్రజలు జరుపుకోవాలని సూచించారు.జమ్మి చెట్టు కొమ్మ పాలపిట్టల సాక్షిగా ప్రతి ఒక్క కుటుంబంలో ఆనందోత్సవాలు ఉండాలని కోరుకున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా పరిగి నియోజకవర్గం ప్రజలందరికీ విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మగుబుల్, ఎల్లయ్య, ఆంజనేయులు, ఇండస్ట్రీయల్ కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

# కాట్రపల్లిలో బతుకమ్మ విజేతలకు బహుమతుల ప్రధానం

ప్రజా గొంతుక ప్రతినిధి :శాయంపేట అక్టోబర్ 11



హనుమకొండ జిల్లా శాయంపేట మండలంలోని కాట్రపల్లి గ్రామంలో కాట్రపల్లి యూత్ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాల్లో తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలను ఉట్టి పడేలా అలంకరించిన బతుకమ్మలకు బహుమతి ప్రధానం యువ నాయకుడు ఆరే ప్రభాకర్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది మొదటి బహుమతి మోట్లపల్లి నిర్మల కిషోర్ 5116 /- రూపాయలురెండో బహుమతి చిర్ర.అనురాధ కృష్ణ 3116/- రూపాయలుమూడో బహుమతి జనగాం మమత సాంబయ్య 1116/- రూపాయలు గెలుపొందారు గెలుపొందిన విజేతలకు గ్రామ మాజీ ఎంపీటీసీ అజ్మీర ఉమ మరియు మండల మాజి కో ఆప్షన్ సభ్యులు షేక్ గౌస్ బహుమతులు ప్రధానం చేశారు కాట్రపల్లి యూత్ నాయకులు గ్రామ అభివృద్ధిలో ముందుండి మరిన్ని సేవా కార్యక్రమాలు చేసి గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించడంలో యువత ముఖ్య పాత్ర పోషించాలని యూత్ నాయకులకు గ్రామ ప్రజలు అభినందిస్తున్నారు ఈకార్యక్రమంలో గ్రామ పెద్దలు ఒంటేరు వీరస్వామి, మందపల్లి భాస్కర్, వాంకుడోత్ జగన్, సంగాల ఎలీషా, గ్రామ పెద్దలు ఒంటేరు జనార్ధన్,కాట్రపల్లి యూత్ సభ్యులు ఒంటేరు భగత్,తరాల తిరుపతి,గోపరాజు అనిల్, రేణిగుంట్ల అశోక్, చొప్పరి సుమన్, చొప్పరి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# సోమనాధ క్షేత్రం లో చండీయాగం





**ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్**

యాదాద్రి భువనగిరి జిల్లా,చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధి తంగడపల్లి రోడ్ లో ఉన్న శ్రీ సోమనాథ క్షేత్రం లో శ్రీ దేవి గా శరన్నవ్రతోత్సవాల భాగంగా శుక్రవారం రోజున సమస్త లోకకల్యాణమై శ్రీ సోమనాథ్ క్షేత్రంలో చండీయాగము చేయడము జరిగినది.ఈ చండీయాగమునకు అరేబియా నుండి కే బాలు చంద్ర శ్రీలక్ష్మి మరియు శ్రీకాంత్ రెడ్డి సింధు దంపతులు వచ్చి చండీయాగం వేద బ్రాహ్మణులచే జరుపబడింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం మొగుదాల రమేష్ మరియు మంచి కంటే భాస్కర్ డాక్టర్ రాంప్రసాద్ దంపతులు పాల్గొన్నారు.ఈ చండీయాగం చౌటుప్పల సోమనాథ క్షేత్రం అధ్యక్షుడు బడుగు నరసింహ మరియు కమిటీ ఆధ్వర్యంలో జరగబడినది.అనంతరము భక్తులకు అన్న ప్రసాదము పంపిణీ చేయడం జరిగినది.

# చండికాంబ అమ్మవారికి ప్రత్యేక పూజలు.

**శివంపేట.ప్రజా గొంతుక న్యూస్, అక్టోబర్ 11:**



మెదక్ జిల్లా. శివంపేట మండలం,దేవి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా శుక్రవారం రోజున చెండి గ్రామంలో చండికాంబ ఆలయంలో ప్రత్యేక పూజల్లో పాల్గొని, ప్రజలందరికీ ఆయురారోగ్యాలు ప్రసాధించి సల్లంగా చూడాలని అమ్మ వారిని కోరుకుంటూ దర్శించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమం లో కొడకంచి శ్రీనివాస్ గౌడ్, జంగం వెంకటేష్, నారాయణ రావు, కాంతారావు, బాసంపల్లి శ్రీనివాస్ గౌడ్,అంజి రెడ్డి,నరగౌడ్,వెంకటేష్, కొడకంచి గణేష్ గౌడ్, కాముని నాగేష్, సుచిత్ర రాజు, కిష్టారెడ్డి, వంజరి రాము తదితరులు పాల్గొన్నారు.

# అచ్చంపేటను సరస్వతి నిలయంగా తీర్చిదిద్దుతా

విద్యాసంస్థల ఏర్పాటు ప్రజాపాలన ప్రభుత్వ లక్ష్యం
ఎమ్మెల్యే డా.వంశీకృష్ణ,ఎంపీ మల్లు రవి
ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :-



అచ్చంపేటను సరస్వతి నిలయంగా తీర్చిదిద్దుతాం విద్యా సంస్థల ఏర్పాటు ప్రజా పాలన ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ, ఎంపీ డాక్టర్ మల్లు రవి అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలకు ప్రభుత్వం శ్రీకారం చుట్టిన నేపథ్యంలో అచ్చంపేట నియోజకవర్గానికి ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ మొదటి విడత పైలట్ ప్రాజెక్టులో భాగంగా సీఎం రేవంత్ రెడ్డి మంజూరు చేసినందుకు నియోజకవర్గం తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ క్రమంలో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణం కోసం జిల్లాలోని ఉప్పునుంతల మండలం రాయిచెడ్ గ్రామ శివారులో శిలాఫలకాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే డా వంశీకృష్ణ,ఎంపీ మల్లు రవి మాట్లాడుతూ అచ్చంపేట ప్రాంతంలో విద్య, ఉపాధి, ఇరిగేషన్ ఇండస్ట్రీస్ లకే నా మొదటి ప్రాధాన్యత ఉంటుందని తెలిపారు. స్వర్గీయ మహేంద్ర నాథ్ ను ఆదర్శంగా తీసుకొని నల్లమల్ల ప్రాంతాన్ని, అచ్చంపేట ను అభివృద్ధి చేసేందుకు శక్తి వచనం లేకుండా పని చేస్తామన్నారు. ఎస్సీ,ఎస్టీ,బీసీ,ఓబీసీ, మైనారిటీ గురుకులాలను ఒకేచోట నిర్మించి మినీ ఎడ్యుకేషన్ హబ్‌గా అభివృద్ధి చేయాలని,అప్పుడు గురుకులాల నిర్వహణ,పర్యవేక్షణ, అజమాయిషీ మరింత సమర్థంగా నిర్వహించే వీలుంటుందని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. అంతకు ముందు అచ్చంపేట పట్టణంలో శుక్రవారం రాత్రి నల్లమల్ల మ్యూజికల్ నైట్ కార్యక్రమం ఏర్పాట్లను ఎమ్మెల్యే ఎంపీ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అచ్చంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ అంతటి రజిత మల్లేష్,మున్సిపల్ చైర్మన్ గార్లపాటి శ్రీనివాసులు, జిల్లా గ్రంథాలయ చైర్మన్ లాయర్ రాజేందర్, ఉమామహేశ్వర ఆలయ చైర్మన్ మాధవరెడ్డి,నాయకులు కట్ట గోపాల్ రెడ్డి, రామనాథం,సీఎం రెడ్డి, అనంతరాజు రెడ్డి, ప్రతాప్ రెడ్డి, వి.ఛత్రు నాయక్,కాశన్న యాదవ్, రాజాగోపాల్,కుందా మల్లికార్జున్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కృష్ణ నాయక్,బిజ్జుల రవీందర్, ఖాదర్, ఖాజా, రఫీ,మహబూబ్ అలీ, వినోద్, మధుసూదన్, అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# దుర్గామాత పూజలో పాల్గొన్న డిసిసి ఉపాధ్యక్షులు. వాకిటి అనంతరెడ్డి.

**వలిగొండ అక్టోబర్ 11 ప్రజా గొంతుక ప్రతినిధి.**



యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని. ఆరూరు గ్రామంలో దుర్గామాత నవరాత్రి ఉత్సవాలలో భాగంగా. మాటూరి మొగులయ్య. కుటుంబ సభ్యులు పాల్గొని. ప్రత్యేకంగా పూజలు నిర్వహించినారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి. గా యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి ఈ పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు.వాకిటి అనంతరెడ్డి. డీజే సౌండ్ బాక్స్ లకు. 20000 రూపాయలు డొనేట్ చేసినారు. కమిటీ సభ్యులు పాల్గొని శాలువాతో సన్మానం చేసినారు. అన్నదాన కార్యక్రమం నరేష్ యాదవ్. శ్రీకాంత్ గౌడ్. వెంకటేష్ గౌడ్ . ఏర్పాటు చేసినారు. ఈ కార్యక్రమంలో బుర్ర నరసింహ. బండారు నరసింహారెడ్డి . జక్కిడి నర్సిరెడ్డి . సుక్కా ముత్యాలు. కరుణాకర్ తుమ్మల సంతోష్. నరేష్ రెబ్బ సత్తయ్య అంజయ్య మరి ముత్యాలు కొప్పుల బాలరాజు. కే నరేష్ చిలకమర్రి శ్రీనివాస్ చారి నరేష్ మహేష్ పాల్గొన్నారు

# శ్రీ బగలాముఖి శక్తిపీఠంలో అమ్మవారికి పల్లకి సేవ, ప్రత్యేక పూజలు.

ఆలయ ట్రస్టు సభ్యులు పబ్బ మహేష్ గుప్తా ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు. నిర్వహించిన ఆలయ ప్రధాన అర్చకులు శాస్త్రుల వెంకటేశ్వర శర్మ. అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించిన పబ్బ స్వరూప - రమేష్ గుప్తా దంపతులు. శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, అక్టోబర్ 10 :



మెదక్ జిల్లా. శివంపేట మండల కేంద్రంలో శ్రీ బగలాముఖి శక్తిపీఠ ఆలయంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా ఆలయ ప్రధాన పూజారి శ్రీ శాస్త్రిల వెంకటేశ్వర శర్మ ఆధ్వర్యంలో,నిర్వహిస్తున్నారు. శుక్రవారం దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా బగులాముఖి మంత్ర ఆవాసనం, సహస్ర పుష్పార్చన, పల్లకి సేవ కార్యక్రమాన్ని ఆలయ ట్రస్ట్ సభ్యులు ప్రముఖ సంఘ సేవకులు శివంపేట మండల తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నర్సాపూర్ శాసన సభ్యురాలు వాకిటి సునీత లక్ష్మారెడ్డి విచ్చేసి ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. అన్నదాన కార్యక్రమాన్ని పబ్బ స్వరూప రమేష్ గుప్తా దంపతుల ఆధ్వర్యంలో ఆలయానికి వచ్చిన భక్తులకు ఇలాంటి ఆ సౌకర్యం కలగకుండా ఆలయ ట్రస్ట్ సభ్యులు, ప్రత్యేక ఏర్పాట్లను చేశారు. వందలాదిగా అమ్మవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించి అన్న వితరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ దొంతి చంద్ర గౌడ్, జిల్లా మాజీ జడ్పీ కోఆప్షన్ సభ్యులు మన్సూర్, మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రమణ గౌడ్, మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, భక్తులు, గ్రామ ప్రజలు, వివిధ పరిసర ప్రాంతాల ప్రజలు పెద్ద సంఖ్యల హాజరయ్యారు.

# ఈ నెల19న సుద్దాల హనుమంతు జానకమ్మ జాతీయ అవార్డు ప్రదానం

పోస్టర్ ఆవిష్కరించిన జనగామ కళా,సాహిత్య సంస్థలు
అతిధిగా హాజరైన ప్రముఖ కవి యోచన
ప్రజా గొంతుక ప్రతినిధి/జనగామ (అక్టోబర్ 11):



తాడిత పీడిత ప్రజల వైపు నిలబడి వర్గపోరు బాటలో గళంలో గర్జించిన అలుపెరుగని ప్రజా వాగ్గేయకారులు అరుణోదయ నాగన్న అని పలువురు కొనియాడారు.జనగామ జిల్లా కేంద్రంలో శుక్రవారం జనగామ రచయితల సంఘం,కవులు కళాకారుల ఐక్యవేదిక,స్వేచ్ఛా పబ్లికేషన్స్ జనగామ సంయుక్త అధ్వర్యంలో ప్రముఖ సినీ గేయ రచయిత సుద్దాల అశోక్ తేజ తండ్రి తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధులు,ప్రజా గాయకుడు సుద్దాల హనుమంతు జానకమ్మ జాతీయ పురస్కార అవార్డును అరుణోదయ నాగన్నకు ప్రదానం చేయనున్న నేపథ్యంలో జనగామ చౌరస్తా అంబేద్కర్ విగ్రహం వద్ద పోస్టర్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూనాగన్న ఈ అవార్డు ఇవ్వడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా సుద్దాల పౌండేషన్ కు ధన్యవాదాలు తెలిపారు.ఈనెల 19న హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగే అవార్డు ప్రదానోత్సవం విజయవంతం చేయాలని,జనగామ నుండి కవులు కళాకారులు భారీ సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు.అతిథిగా ప్రముఖ కవి యోచన హాజరుకాగా ఈ కార్యక్రమంలో జనగామ జిల్లా కవులు కళాకారులు సాంబరాజు యాదగిరి,జి.కృష్ణ,పానుగంటి రామమూర్తి,జోగు అంజయ్య,కోడం కుమారస్వామి,అయిలా సోమనర్సింహచారి,పెట్లోజు సోమేశ్వరాచారి,గుగ్గిళ్ల నర్సయ్య,గట్టగల్ల సంజీవ,చిలుమోజు సాయికిరణ్,తాళ్లపల్లి లక్ష్మణ్ గౌడ్, పిన్నింటి రత్నం,జనగామ శంకర్,మాన్యపు భుజేందర్,అంకాల సోమయ్య,చాపల మహేందర్,గూటం రమేష్,రాగల్ల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# యంగ్ ఇండియన్ ఇంటిగ్రేటెడ్ ఇంటర్నేషనల్ స్కూల్ కు శంకుస్థాపన





ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా ఏర్పాటు చేస్తున్న యంగ్ ఇండియన్ ఇంటిగ్రేటెడ్ ఇంటర్నేషనల్ స్కూల్ మునుగోడు నియోజకవర్గంలోనీ మునుగోడు మండలం కల్వకుంట్ల గ్రామంలో ఏర్పాటు చేయడం జరిగింది.డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చేతుల మీదుగా శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో నల్లగొండ జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి,మాజీ ఎంపిపితాడూరి వెంకట్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి చిలుకూరి ప్రభాకర్ రెడ్డి, పబ్బు రాజు, మునుగోడు మాజీ జెడ్పిటిసి నారబోయిన స్వరూప రాణి రవి, పున్న కైలాష్ నేత తదితరులు పాల్గొన్నారు.

# నిషేధిత సిపిఐ మావోయిస్ట్ పార్టీ కమిటీ సభ్యుడి అరెస్టు

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల పోలీస్ స్టేషన్ పరిధిలోని పూసుగుప్ప చర్ల మార్గమధ్యమంలో సాధారణ తనిఖీలలో భాగంగా చర్ల పోలీసులు విధులు నిర్వహిస్తుండగా పోలీసు వారిని చూసి ఒక వ్యక్తి పారిపోవడానికి ప్రయత్నించగా అతనిని వెంబడించి అదుపులోకి తీసుకొని.విచారించగా నిషేధిత మావోయిస్టు పార్టీ బికె ఏ.ఎస్.ఆర్ డివిజన్లో ఏరియా కమిటీ సభ్యుడిగా పని చేస్తున్న మడకం కోసయ్య .సుక్రామ్ తండ్రి.అందయ్య, 24, కొండవాయి గ్రామం,చర్ల మండలం అని తేలింది.ఇతని వద్ద 05 కేజీల బరువు గల ఒక మైన్ ను స్వాధీనం చేసుకోవడం జరిగింది. చర్ల పోలీసులతో పాటు 81 బి.118.ఎన్.సి కంపెనీ వారు కలిసి ఇతనిని అరెస్ట్ చేయడమైనది.మడకం కోసయ్య సుక్రామ్ నిషేధిత సిపిఐ మావోయిస్టు పార్టీలో మిలీషియా సభ్యుడిగా 2018లో చేరినాడు.అప్పటి చర్ల మిలీషియా కమాండర్ అయిన సోడి జోగయ్య సమక్షంలో మావోయిస్టు పార్టీలో చేరినాడు.చర్ల మిలీషియాలో ఒక సంవత్సరం పనిచేసిన తర్వాత 2019లో చర్ల ప్లాటూన్ సభ్యుడిగా చేరాడు. తర్వాత టెక్నికల్ డిపార్ట్మెంట్ నకు బదిలీ అయ్యి అప్పాసి నారాయణ రమేష్ కు గార్డ్ గా 2022 మే నెల వరకు పనిచేసాడు.అనంతరం 2024లో ఏ.సీ.ఎం గా ప్రమోషన్ పొందాడు.ఇటీవల జరిగిన పరిణామాల దృష్ట్యా దామోదర్,ఆజాద్,చంద్రన్నల ఆదేశాల మేరకు భద్రతా బలగాలపై ప్రతీకారం తీర్చుకోవాలనే దురుద్దేశ్యంతో చర్ల పూసుగుప్ప మార్గమధ్యంలోని లెనిన్ కాలనీ శివారులో ఉన్న కల్వర్టుకు ల్యాండ్ మైన్ ను అమర్చుదామని వస్తుండగా పోలీసులు వెంబడించి ఇతనిని అరెస్టు చేయడం జరిగింది. మరొక ఇద్దరు నిందితులు తప్పించుకున్నారు. పట్టుబడిన నిందితుడు దాదాపు 50కు పైగా హింసాత్మక సంఘటనలో పాల్గొన్నాడు. ఇతనిపై నాలుగు లక్షల రూపాయల రివార్డ్ కలదు.

# బాధిత కుటుంబానికి భరోసగా నిలిచిన జీవనజ్యోతి పరపతి సంఘం


ప్రజా గొంతుక ప్రతినిధి : శాయంపేట అక్టోబర్ 11



హనుమకొండ జిల్లా శాయంపేట మండలం పత్తిపాక గ్రామానికి చెందిన గిరబోయిన రమణయ్య ఇటీవల గుండెపోటుతో మృతిచెందాడు.మృతుడు రమణయ్య జీవన జ్యోతి పొదుపు పరపతి సంఘ సభ్యుడు కావడంతో, సంఘ సభ్యులు అందరూ కలిసి మృతుడి కుటుంబాన్ని పరమార్శించి, కుటుంబానికి ఆసరాగా కుమార్తె గిరబోయిన సుస్మిత పేరుమీద 40,000 రూపాయలు పిక్స్ డిపాజిట్ పత్రం అందజేశారు. జీవనజ్యోతి పరపతి సంఘం సభ్యులలో ఎవరైనా అకాల మరణం చెందిన, వారి కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పిస్తున్నామని, జీవన జ్యోతి పొదుపు పరపతి సంఘ సభ్యులు తెలిపారు. రమణయ్య చనిపోవడం చాలా బాధాకరమని, సంఘ సభ్యులందరూ వారి చిత్రపటానికి నివాళులు అర్పిస్తూ, ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. గ్రామంలో జీవన జ్యోతి పరపతి సంఘం, ఇతర సంఘాలకి ఆదర్శంగా నిలుస్తుందని ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో జీవనజ్యోతి పొదుపు పరపతి సంఘ అధ్యక్షులు బుర్రి మహేందర్,ఉపాధ్యక్షులు గజ్జి మహేందర్,ప్రధాన కార్యదర్శి గజ్జి సురేందర్, కోశాధికారి గుమ్మడి రమేష్, సంఘ సభ్యులు వలీహైదర్, సిలువేరు శ్రీనివాస్, తుడుం వెంకటేష్,పోతుగంటి సుభాష్, తుడుం భాస్కర్,గజ్జి కుమార్,గజ్జి ఐలయ్య,తుడుం లక్ష్మణ్,గజ్జి రాజు, గజ్జి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు

# దసరా పండుగ సందర్భంగా చిరుకానుక అందించిన మండల అధ్యక్షుడు జాడి వెంకటేశ్వర్లు

గంగారం మండలంలోని కోమట్లగూడెం గ్రామపంచాయతీ కేంద్రంలో గంగారం మండల ప్రెస్ మిత్రులకు రాష్ట్ర




పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రివర్యులు దనసరి అనసూయ సీతక్క గారి ఆదేశాలమేరకు గంగారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జాడి వెంకటేశ్వర్ల ఆధ్వర్యంలో చిరు కానుకగా ఒక బ్యాగు, డ్రెస్ బహుమతిగా అందించడం జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ మంత్రి సీతక్క కు గంగారం మండలం పై ఉన్న ప్రేమతో ఇక్కడ పత్రిక రంగంలో పనిచేస్తూ ఏజెన్సీ ప్రాంత సమస్యలపై నిత్యం ప్రభుత్వానికి సమాచారం పత్రికా రూపంలో అందిస్తూ అభివృద్ధికి ముందు అడుగులో ఉంటూ ప్రభుత్వానికి ప్రజలకు అనుసంధానంగా పనిచేసే పత్రిక రిపోర్టర్లకు స్వయంగా మంత్రి గారి చేతుల మీదగా గిఫ్ట్ ఇయ్యాలని అనుకున్నారు కానీ కొన్ని అనివార్య కారణాల వలన మంత్రిగారు రాలేకపోయారు ఈ బహుమతిని మంత్రిగారు ప్రేమతో అందించారని ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి ఈసం రమ, మండల ప్రధాన కార్యదర్శి రదారపు కొమురయ్య, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ముడిగే విజయ్ ప్రెస్ క్లబ్ మిత్రులు పాల్గొన్నారు

# ఇప్పయిపల్లిలో ఘనంగా సామూహిక కుంకుమార్చన

దేవీ నవరాత్రుల ఉత్సవాల సందర్భంగా 116 మందితో సామూహిక కుంకుమార్చన
హిందూ ఉత్సవ కమిటీ







కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల): వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలం ఇప్పయిపల్లి గ్రామంలో హిందూ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో దేవి నవరాత్రులను పురస్కరించుకొని ఘనంగా 116 మంది మహిళలతో వేద పండితుల సమక్షంలో లలిత సహస్ర నామాలతో ఘనంగా కుంకుమార్చన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచి అనురాధ బాల్ రెడ్డి,మాజీ ఎంపిటిసి పద్మ రఘు గౌడ్,మాట్లాడుతూ ఆధ్యాత్మిక భావాలను పాటించినప్పుడే ప్రతి ఒక్కరిలో మానసిక ప్రశాంతత లభిస్తుందని అన్నారు. ఇప్పయిపల్లి గ్రామానికి చెందిన హిందూ ఉత్సవ కమిటీ సభ్యుల సమక్షంలో 1000 మందికి పైగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అజయ్,ఎంపిటిసి సంధ్య ఆనందు, సీనియర్ న్యాయవాది వెంకట్ రెడ్డి, ఆనందు,బచ్చిరెడ్డి,ఫీల్డ్ అసిస్టెంట్ నర్సింలు,భరత్ కుమార్,భీమ్ రెడ్డి, మల్లయ్య,విజయ్ కుమార్, రామచంద్రయ్య,యాదయ్య, శ్రీనివాస్,శంకర్,గ్రామ పెద్దలు, మహిళలు,తదితరులు పాల్గొన్నారు

# రాష్ట్ర ప్రజలకువిజయదశమిశుభాకాంక్షలు.

తెలిపిన జిల్లా కాంగ్రెస్ నాయకులు బండారి గంగాధర్. శివంపేట. ప్రజా గొంతుక న్యూస్,అక్టోబర్ 11:



మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ప్రముఖ సంఘ సేవకులు, జాతీయ సేవా రత్న అవార్డు గ్రహీత, బీసీ నాయకులు బండారి గంగాధర్ తెలంగాణ రాష్ట్ర ప్రజలకు, మెదక్ జిల్లా ప్రజలకు, శివంపేట మండల, గ్రామాల ప్రజలకు విజయదశమి పర్వదినం పురస్కరించుకొని శుభాకాంక్షలు తెలిపారు. విజయదశమి పర్వదినం సందర్భంగా శ్రీ దుర్గా మాత ఆశీస్సులు ప్రజలపై ఎల్లప్పుడు ఉండాలని, ప్రజలందరూ సుఖ సంతోషాలతో,ఆయురారోగ్యాలతో, సిరి సంపదలతో తులతూగాలని అమ్మవారిని ప్రార్థించారు.

# జర్నలిస్టు యూసుఫ్ పై పెట్టిన అక్రమ కేసు వెంటనే ఎత్తివేయాలి

ప్రజా గొంతుక న్యూస్ / జమ్మికుంట టౌన్

వేములవాడ పట్టణానికి చెందిన జర్నలిస్టు యూసఫ్ పై రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి పోలీస్ స్టేషన్లో పోలీసులు పెట్టిన అక్రమ కేసు వెంటనే ఎత్తివేయాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ కరీంనగర్ జిల్లా కార్యదర్శి కె. బాపురావు, సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు పెరుక రవి లు డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం వారు ఒక ప్రకటన విడుదల చేశారు. యూసుఫ్ పై కక్షపూరితంగానే కేసు నమోదు చేసినట్లు తెలిసిందన్నారు. జర్నలిస్టులపై తప్పుడు కేసులు పెట్టడం తగదన్నారు. యూసుఫ్ ను వెంటనే విడుదల చేయాలన్నారు.

# దళిత బంధు లబ్ధి ధారులకి న్యాయం చేయండి

ధర్మ సమాజ్ పార్టీ కరీంనగర్ జిల్లా ఇన్చార్జ్ శ్రీకాంత్
ప్రజా గొంతుక న్యూస్/ జమ్మికుంట టౌన్




హుజురాబాద్ నియోజక వర్గం లో ఉన్న దళిత బంధు రెండవ విడత లబ్ధి ధారులందరికి జై భీమ్ జై భారత రాజ్యాంగం హుజూరాబాద్ నియోజక వర్గంలో దళిత బంధు రెండవ విడత పై అధికార పార్టీ స్పష్టమైన నిర్ణయం తెలియజేయక పోతే రాబోయే రోజుల్లో ధర్మ సమాజ్ పార్టీ రిలే నిరాహారదీక్షలు చేయటం జరుగుతుంది అని తెలియజేస్తున్నాం లబ్ధి ధారులకి న్యాయం జరిగే వరకు అనేక కార్యక్రమాలు చేస్తూ పోరాటం కొనసాగిస్తూనే ఉంటుందీ అని ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇన్చార్జి శ్రీకాంత్ తెలియజేశారు ఈ కార్యక్రమం లో జిల్లా అధ్యక్షులు నరేష్ తాళ్ళ హుజురాబాద్ నియోజక వర్గ నాయకులూ రాకేష్, రవి కిరణ్, సందీప్, సదానందం, రవితేజ, ప్రేమ్ సాగర్, అభిలాష్ , రవికుమార్,రాజు జిల్లా నాయకులూ శ్రీకాంత్,సురేష్ చంద్రశేఖర్ లు పాల్గొనడం జరిగింది.

# పేద పిల్లలకు నాణ్యమైన విద్య అందించడమే

## ప్రభుత్వ లక్ష్యం: మంత్రి సీతక్క ఇంటర్నేషనల్

## స్థాయిలో విద్యను అందించడానికి చొరవా.

ప్రజా గొంతుక న్యూస్, ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్: కె అనిల్ కుమార్.



ములుగు అక్టోబర్ 11: విద్యా వ్యవస్థను మెరుగుపరచి, అసమానతలను రూపు మాపడమే ప్రభుత్వ లక్ష్యమని, దేశంలో ఎక్కడ లేని విధంగా ఇంటర్నేషనల్ స్థాయిలో విద్యార్థులకు విద్యా బోధన చేయడానికి అన్ని చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి గ్రామీణ నీటి సరఫరా శాఖ, స్త్రీ , శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు. శుక్రవారం ములుగు మండలం లోని, ఇంచర్ల గ్రామంలో అంతర్జాతీయ ప్రమాణాలతో పేద విద్యార్థులకు ఉచితంగా విద్య అందించడానికి ప్రజా ప్రభుత్వం తీసుకున్న చారిత్రాత్మకమైన నిర్ణయంలో భాగంగా, రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి గ్రామీణ నీటి సరఫరా శాఖ, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఐటి డి ఏ పి ఓ చిత్ర మిశ్రా లతొ కలసి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ భవన నిర్మాణానికి శంకుస్థాపన, భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం విద్యా వ్యవస్థను పటిష్టపరిచేందుకు సమీకృత గురుకుల పాఠశాలలను ఏర్పాటు చేయడం జరుగు తుందన్నారు. ఆహ్లాదకరమైన వాతావరణం లో, అంతర్జాతీయ ప్రమాణాల తో పాఠశాల నిర్మాణాలు చేపట్టనున్నట్లు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా అత్యాధుని కంగా నిర్మించే సమీకృత గురుకుల పాఠశాలలో ఎస్సీ, ఎస్టీ, బీసీ , మైనార్టీ విద్యార్థుల కు ఒకే ఆవరణలో భోధన చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి నేతృత్వంలో, మొదటి దఫా ఇంటిగ్రేటెడ్ పాఠశాలను ఏర్పాటు చేయడానికి నిర్ణయించి, ములుగు నియోజకవర్గానికి నూతన పాఠశాల ఏర్పాటుకు నిధులు మంజూరు చేసిందని అన్నారు. అన్ని కులాలకు చెందిన విద్యార్థినీ విద్యార్థులు ఒకేచోట విద్యను అభ్య సించడంతో పాటు క్రీడల్లో ఉన్నత స్థాయి ఎదగడానికి క్రీడా ప్రాంగణాలను ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ఈ పాఠశాలల్లో ఎస్సీ ,ఎస్టీ, బీసీ మైనారిటీ పిల్లలందరూ కుల మతాలకు అతీతంగా చదువు కోవచ్చని తెలిపారు. ఈ పాఠశాలల్లో చదువుతో పాటు ,అన్ని వసతులు ఉంటాయని, ప్లే గ్రౌండ్స్ ఏర్పాటు చేస్తున్నామని, క్రీడల వల్ల మానసికంగా విద్యార్థులు ఎదుగుతారని చెప్పారు. ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల శంకుస్థాపనతో తెలంగాణకు ఒక రోజు ముందుగానే దసరా పండుగ వచ్చిందని అన్నారు. ములుగు జిల్లా లో 25 ఎకరాల్లో నిర్మాణాలు చేపట్టి ప్రతి తరగతిలో డిజిటల్ స్మార్ట్ బోర్డులు, కంప్యూటర్ సెంటర్ లు, లైబ్రరీలను ఏర్పాటు చేనున్నట్లు తెలిపారు. కుల, మత, వర్గ అంతరాలు లేని విద్యా సౌధంలో క్రీడలను ప్రోత్సహించేలా క్రికెట్, ఫుట్ బాల్ గ్రౌండ్స్ తో పాటు బాస్కెట్ బాల్, టెన్నిస్ కోర్టులను ఏర్పాటుచేసి విద్యార్థులను విద్యతోపాటు క్రీడల్లో రాణించేలా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటు న్నట్లు ఆమె తెలిపారు. గత పది సంవత్సరాల కాలంలో డీఎస్సీ పరీక్షలు నిర్వహించకుండా గత పాలకులు నిర్లక్ష్యం వహించారని పది నెలల కాలంలోనే చరిత్రలో ఎక్కడ లేని విధంగా రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేసిందని అన్నారు. విద్యార్థుల భవిష్యత్తు తరగతిగతుల్లోనే ఉంటుందని, విద్యార్థిని విద్యార్థులు ప్రభుత్వం అందిస్తున్న ఉచిత విద్యను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. జిల్లాలో రానున్న రోజులలో నైపుణ్యం శిక్షణ కేంద్రం ఏర్పాటుతో పాటు ములుగు జిల్లా కేంద్రంలో బస్టాండు నిర్మాణం, ఎటునాగారం మండల కేంద్రంలో బస్ డిపో ఏర్పాటు చేయబోతున్నామని అన్నారు. జిల్లాలో ఏర్పాటు చేసిన మెడికల్ కళాశాల, గిరిజన యూనివర్సిటీని మంత్రులతో ప్రారంభించడం జరుగు తుందని అన్నారు. నూతనంగా చేపట్టిన ఇంటిగ్రేట్ పాఠశాల భవన నిర్మాణ పనులను నాణ్యతతో పనులు చేసి నిర్మాణ పనులను సంవత్సరంలో పూర్తి చేయాలని సంబంధిత అధికారులు ఆదేశించారు. గిరిజన విద్యార్థులు ఉన్నత చదువులు చదువుకోవడానికి ఐటిడిఏ ద్వారా 43 మందికి లాప్టాప్ లు అందజేయడం జరిగిందని, ఏజెన్సీ ప్రాంతాల్లోని గిరిజనులు ఉన్నత చదువులు చదువు కోవడానికి ప్రత్యేక దృష్టి సారించామని వివరించారు. అంతకుముందు ములుగు మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయంలో షెల్ ఇన్ఫోర్టెక్ సౌజన్యం తో 100 మంది కి దసరా స్పెషల్ రేషన్ కిట్స్,100 దుపాట్లను మంత్రి, కలెక్టర్ తొ కలసి నిరుపేదలకు అందచేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో సత్యపాల్ రెడ్డి, మండల ప్రత్యేక అధికారి కొమురయ్య, ఎంపి డి ఓ, తహసిల్దార్, ఏ పి, ఓ, ఎం పి ఓ, ప్రజా ప్రతి నిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కాకతీయ విద్యార్థుల అ''పూర్వ'' కలయిక..


15 సంవత్సరాల తర్వాత కలిసిన విద్యార్థులు.
ఆనాటి మధుర అనుభూతులను నెమరేసుకున్న స్నేహితులు. 2008-2009 పదవ తరగతి విద్యార్థులఆత్మీయ సమ్మేళనం.
ప్రజా గొంతుక న్యూస్ / జమ్మికుంట టౌన్



సమాజంలో తల్లి,తండ్రీ,గురువు దైవంతో సమానమని అంతటి గురువులను కలుసుకోవడం సంతోషంగా ఉందని కాకతీయ విద్యార్థులు అభిప్రాయపడ్డారు. జమ్మికుంట పట్టణంలోని స్వాతి ఫంక్షన్ హాల్ లో కాకతీయ విద్యార్థుల 2008-09 సంవత్సరాలకి చెందిన ఆత్మీయ సమ్మేళనం జరిగింది. ఈ కార్యక్రమానికి అతిథులుగా కాకతీయ విద్యాసంస్థల అధినేత ఆవిరినేని సుధాకర్ రావు,జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు,పట్టణ సీఐ వరంగంటి రవి హాజరయ్యారు. అనంతరం వారు మాట్లాడుతూ ఏ వ్యక్తికైనా తల్లిదండ్రులు మొదటి గురువులైతే,విద్యను బోధించిన గురువు రెండవ గురువని,నవ మాసాలు మోసి కనీ పెంచితే,భాహ్య ప్రపంచానికి క్రమశిక్షణ,మంచి నడవడిక ఎలా ఉండాలో తెలియజేసేది గురువు అని,జీవితంలో మరపురాని రూపం బాల్యం అని అలాంటి బాల్యంలో చదువు చెప్పిన గురువులను సన్మానించడం గొప్ప విషయమని అన్నారు. పదిహేను సంవత్సరాల తర్వాత కలుసుకున్న స్నేహితులు చిరునవ్వులతో,ఆత్మీయ పలకరింపులు,ఆలింగనాల నడుమ నాటి మధుర స్మృతులను నెమరేసుకున్నారు. తమకు విద్యాబుద్ధులు చెప్పిన నాటి గురువులను పూర్వ విద్యార్థులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. వివిధ వృత్తులలో ప్రభుత్వ,ప్రైవేటు ఉద్యోగాలలో స్థిరపడిన పూర్వ విద్యార్థులు తాము చదువుకున్న పాఠశాలలో కలసి తిరిగి తమ అనుబంధాలను స్మరించుకున్నారు. తమ విద్య,వైవాహిక,ఉద్యోగ జీవిత విశేషాలు కుటుంబ నేపథ్యాల విషయాల గురించి తెలుసుకొని,ఆనందోత్సాహాలతో గడిపారు. ఈ కార్యక్రమములో అధ్యాపకులతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

# విజయదశమి శుభాకాంక్షలు..

చెడుపై మంచి సాధించిన విజయమే విజయదశమి
తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ విజయదశమి శుభాకాంక్షలు
డీసీసీ ఉపాధ్యక్షులు భీంరెడ్డి



కుల్కచర్ల,ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య): వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలో డీసీసీ ఉపాధ్యక్షులు బొలుసని భీంరెడ్డి పత్రిక ప్రకటన చేస్తూ ఈ విదంగా మాట్లాడారు. చెడుపై మంచి సాధించిన విజయమే విజయదశమి వేదికగా ప్రాచుర్యంలోకి వచ్చిందని అన్నారు. చరిత్ర ఇతిహాసాలు పురాణాల ఆధారంగా చెడుపై మంచి సాధించినందుకు సంకేతం గానే ప్రజలు విజయదశమి వేడుకలు జరుపుకుంటున్నారని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలు నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తూ దుర్గామాతకు ప్రత్యేక పూజలు చేయడం గొప్ప విషయం అన్నారు. సమాజంలో దైవ అనుగ్రహంతోనే మానవజాతి మనుగడ ఉంటుందని అభిప్రాయపడ్డారు. తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలు ఉట్టిపడే విధంగా విజయదశమి వేడుకలు ప్రజలు జరుపుకోవాలని సూచించారు. జమ్మి చెట్టు కొమ్మ పాలపిట్టల సాక్షిగా ప్రతి ఒక్క కుటుంబంలో ఆనందోత్సవాలు ఉండాలని కోరుకున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు.

# హుజురాబాద్ నియోజకవర్గ ప్రజలకు దసరా శుభాకాంక్షలు తెలిపిన సబ్బని





విద్య, వైద్యం, ఉపాధితో పాటు క్రీడలకు ప్రాధాన్యత ఇస్తున్న సామాజికవేత్త
నా అనుచరుల జోలికి వస్తె ఊరుకునేది లేదు. సబ్బని

ప్రజా గొంతుక న్యూస్/ జమ్మికుంట టౌన్

హుజురాబాద్ నియోజకవర్గ పరిధిలో గతంలో ఎన్నడూ లేని విధంగా వినూత్న ఒరవడితో కూడిన సరికొత్త రాజకీయం సాగుతోంది. ఈ తరహా నిజమైన అభివృద్ధి రాజకీయానికి ప్రముఖ సామాజికవేత్త, మల్టీ నేషనల్ కంపెనీ "జెన్ పాక్ట్" గ్లోబల్ వైస్ ప్రెసిడెంట్ సబ్బని వెంకట్ తెర తీశారు. ప్రజలకు మౌలికంగా అవసరమైన విద్య, వైద్యం తో పాటు ఉపాధి కల్పనకు అడుగులు పడాలని ఓవైపు డిమాండ్ చేస్తూనే.. మరోవైపున తన శక్తి మేరకు సమాంతర ప్రభుత్వాన్ని ఆయన నడిపిస్తున్నారు. ఈ క్రమంలోనే యువతను క్రీడల్లో ప్రోత్సహించాలనే సందేశాన్ని అందిస్తున్నారు. శాతవాహన యూనివర్సిటీ మాజీ క్రికెట్ కోచ్ దివంగత లవన్ కుమార్ స్మారకార్థం హుజురాబాద్ పట్టణ ప్రభుత్వ హైస్కూల్లో క్రికెట్ ట్రోఫీని నిర్వహించి.. విజేతలకు బహుమతులను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా సబ్బని వెంకట్ మాట్లాడిన మాటలు నియోజకవర్గ రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమవుతున్నాయి."నా తమ్ముళ్ల జోలికొస్తే ఊరుకోను."హుజురాబాద్ నియోజకవర్గ కేంద్రంలోని ప్రభుత్వ హైస్కూల్ లో సబ్బని వెంకట్ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించగా, ఇందుకు సంబంధించిన ఫ్లెక్సీలను ఆర్గనైజర్లు ఏర్పాటు చేయాగా.. వాటిని కొందరు చించి వేయడం పట్ల సబ్బని వెంకట్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మృదుస్వభావి, అజాతశత్రువుగా కనిపించే వెంకట్.. తన అనుచరులు తమ్ముళ్ల జోలికి వస్తే ఊరుకోబోనని హెచ్చరించారు. ఫ్లెక్సీలు చించి వేస్తే ఆవేశ పడాల్సిన అవసరం లేదని .. ఆ ఆవేశాన్ని సరైన సమయం, సందర్భంలో వాడాలని సూచిస్తూ వెంకట్ తన అనుచరులకు దిశా నిర్దేశం చేయడం కూడా రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్ గా మారింది. అయితే యువతలో క్రీడా స్ఫూర్తి పెంచడంతోపాటు క్రీడల పట్ల ఆసక్తి కలిగించేందుకు వెంకట్ ప్రయత్నించగా.. ఫ్లెక్సీలను చించి వేయడం సరికాదని పలువురు పేర్కొంటున్నారు. కార్పొరేట్ ప్రపంచంలో తనకంటూ గుర్తింపు ఉన్నప్పటికీ సమాజ సేవలో ముందుంటూ.. ముఖ్యంగా యువతకు దిశా నిర్దేశం చేసే విధంగా సబ్బని వెంకట్ తన సొంత డబ్బులతో సామాజిక సేవా కార్యక్రమాలతో పాటు క్రికెట్ ట్రోఫీ నిర్వహిస్తుంటే.. గిట్టని కొందరు అసూయతో ఫ్లెక్సీలను చించి వేయడం సరికాదని అభిప్రాయపడుతున్నారు. సబ్బని మార్క్ పాలిటిక్స్హుజురాబాద్ నియోజకవర్గ పరిధిలో యువత ప్రజలకు అండగా నిలిచేందుకు పిలుపు దూరంలోనే అందుబాటులో ఉంటున్నారు. హుజురాబాద్ పట్టణ కేంద్రంలో జరిగిన అగ్ని ప్రమాద బాధితులైన చిరు వ్యాపారస్తులకు అందరికంటే ముందే సాయాన్ని ప్రకటించి.. స్థానిక నాయకత్వం సైతం సాయం చేసేలా చేశారు. హుజురాబాద్ నియోజకవర్గ ప్రజలకు సబ్బని వెంకట్ శుక్రవారం ఒక ప్రకటనలో దసరా శుభాకాంక్షలు తెలిపారు. నియోజకవర్గ ప్రజలందరికీ దుర్గామాత ఆశీస్సులు ఉండాలని, అందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని అమ్మవారిని కోరుకున్నట్టు వెల్లడించారు.

# ములుగులో అదుపుతప్పి, డివైడర్ని ఢీ కొట్టిన కారు



ప్రజా గొంతుక న్యూస్, ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్: కె అనిల్ కుమార్.

ములుగు అక్టోబర్ 11: ములుగు జిల్లా కేంద్రంలోని ఆర్టీవో ఆఫీస్ కార్యాలయ సమీపంలో డివైడర్ను ఢీకొన్న కారు, కారులో ప్రయాణిస్తున్న ములుగు జిల్లా కేంద్రానికి చెందిన ముని ప్రసాద్, చైతన్య, సునీల్ లకు తీవ్ర గాయాలయ్యాయి. వారిని జిల్లా ఆస్పత్రికి తరలించగా వైద్యులు పరీక్షించి పరిస్థితి విషమంగా ఉండడంతో వరంగల్ ఎంజీఎం కు తరలించారు. పోలీసుల కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# గండీడ్ మండల నూతన అంబేద్కర్ సంఘం కమిటీ ఎన్నిక

ప్రజా గొంతుక న్యూస్
గండీడ్ అక్టోబర్ 11



నూతన అధ్యక్షులుగా హస్నాబాద్ వెంకటయ్య మహిళా అధ్యక్షురాలుగా వేపూరి అమృతమ్మ ప్రధాన కార్యదర్శిగా కామి వెంకట్ రాములు ఉపాధ్యక్షులుగా పగిడ్యాల్ ఎం. నర్సింలు దొడ్డే రాములు ముశ్రీఫా నర్సింలు వెన్నచేడ్ వడ్ల కృష్ణ చిట్టెల బసప్ప సల్కర్ పేట్ నాగరాజు కొమ్ము మల్లేష్ కోశాధికారిగా దొడ్డే కేశవ్ సంయుక్త కార్యదర్శులుగా సల్కర్ పేట్ పకీరయ్య బల్సుర్ గొండ లక్ష్మయ్య మన్సూర్ పల్లి మెట్టు మొగులయ్య సాలర్ నగర్ జోగు రాములు చిన్న వార్వల్ కట్టెల దస్తయ్య కన్వీనర్స్ గా గుముడాల చెన్నప్ప పసుల శ్రీనివాస్ మహరాజ్ సలహాదారులుగా కష్లపూర్ ఆశన్న జంగాళ్ల వెంకటయ్య పగిడ్యాల్ బోరు కృష్ణయ్య కుందేటి కిష్టన్న గండీడ్ మల్కయ్య కొండాపూర్ దస్తయ్య వెన్నచేడ్ దశరథ్ పెద్దవార్వాల్ వార్డ్ మెంబర్ రాములు హస్నాబాద్ చంద్రన్న మిగత గ్రామాల నుంచి వచ్చిన వారిని సభ్యులుగా ఎన్నుకోవడం జరిగింది

# డిప్యూటీ సీఎం కి వినత పత్రం అందజేసిన సిపిఎం బోనకల్ గ్రామ శాఖ

ప్రజా గొంతుక న్యూస్//
బోనకల్ ప్రతినిధి//మంద అశోక్




బోనకల్ మండలం లక్ష్మీపురం గ్రామంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ కాంప్లెక్స్ ను శుక్రవారం డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క ముఖ్య అతిథిగా వచ్చి శంకుస్థాపన చేశారు. అనంతరం జరిగిన సభలో డిప్యూటీ సీఎం మాట్లాడుతూ ప్రతి నియోజకవర్గానికి ఒక ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ ని ప్రారంభిస్తున్నామని తెలియజేశారు. బహిరంగ సభ అనంతరం డిప్యూటీ సీఎం గారికి బోనకల్ సిపిఎం గ్రామ శాఖ ఆధ్వర్యంలో వినతి పత్రాలను అందజేశారు. బోనకల్ థియేటర్ సెంటర్లో నిత్యం వాహనాల రద్దీ ఎక్కువగా ఉండుటవలన తరచూ ప్రయాణికులు ప్రమాదాలకు గురై గాయాల పాలవుటమే కాకుండా ఇటీవల ఇద్దరు వ్యక్తులు మరణించారని కావున ఆ ప్రదేశంలో రింగు ఏర్పాటు చేయాలని, అలాగే బోనకల్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి 30 పడకల ఆసుపత్రిగా అభివృద్ధి చేయాలని ఆ వినతిపత్రంలో కోరారు. వినతి పత్రం అందజేసిన వారిలో మండల కమిటీ సభ్యులు తెల్లాకుల శ్రీనివాస్, గ్రామ కార్యదర్శి ఉప్పర శ్రీను, శాఖ సభ్యులు నారపోగు జాన్ సైమన్, చేబ్రోలు రవి తదితరులు ఉన్నారు.

# పారిశుద్ధ కార్మికులకు చీరలు పంపిణీ చేసిన జేజేఆర్ ఫౌండేషన్

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్



యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ మండల కేంద్రంలో జేజేఆర్ ఫౌండేషన్, జేజేఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ట్రస్ట్ చైర్మన్ జుర్రిగల జ్ఞానేశ్వర్ విజయదశమిని పురస్కరించుకునితన ట్రస్ట్ కార్యాలయంలో 40 మంది చౌటుప్పల్ మున్సిపాలిటీ పారిశుద్ధ కార్మికులకు చీరలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. చౌటుప్పల్ మున్సిపాలిటీలో పరిశుభ్రత కోసం తమ ఆరోగ్యాలను పణంగా పెట్టి పారిశుద్ధ కార్మికులు నిత్య శ్రామికులని అలాంటివారికి విజయదశమి పండుగ సందర్భంగా చీరలు పంపిణీ చేయడం చాలా ఆనందంగా ఉందని అన్నారు.ప్రజల ఆరోగ్య పరిరక్షణకు, పరిశుభ్రతకు నిత్యం కృషి చేస్తున్న పారిశుద్ధ్య కార్మికుల సేవలను ఈ సందర్భంగా కొనియాడారు. ఈ కార్యక్రమంలో పారిశుద్ధ కార్మికులు పాల్గొన్నారు.

# దుర్గామాత తుల్జా భవాని మరియమ్మ యాడి పూజలో పాల్గొన్న మాజీ ఎంపీపీ

ప్రజా గొంతుక న్యూస్ మహమ్మదాబాద్ అక్టోబర్ 11



మహ్మదాబాద్ మండలం చౌదర్పల్లి కుచ్చమీది తండా గ్రామంలో నిర్వహించిన శ్రీ దుర్గా మాత తుల్జా భవాని మరియమ్మ యాడి పూజలో పాల్గొన్న ఉమ్మడి గండిడ్ మండలం మాజీ ఎంపీపీ శ్రీమతి శాంతి రంగ్యా దంపతులు వారిని ఆలయ కమిటీ తరపున శాలువతో సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో. ఉపాధ్యాయుడు పాండు, రవీందర్, బాల్య నాయక్, శ్రీనివాస్, లోక్య, భీంశంకర్, హరీష్ ,బొప్ప శంకర్, గాంగ్య నాయక్, సురేష్, వెంకట్య, తదితరులు పాల్గొన్నారు

# ఉద్యోగాలు సాధించిన వారికి ఘన సన్మానం

ప్రజా గొంతుక న్యూస్ మహమ్మదాబాద్ అక్టోబర్ 11




మహమ్మదాబాద్ :సమాజంలో అత్యంత గౌరవప్రదమైన వృత్తి ఉపాధ్యాయ వృత్తి సమాజమును మార్చి శక్తి ఒక ఉపాధ్యాయ వృత్తిలో నే ఉంటుంది తెలంగాణ ప్రభుత్వం నిర్వహించిన ఉపాధ్యాయ నియామకాలలో ఉద్యోగం సాధించిన కమతం రాజేందర్ రెడ్డి నగర్ కాలనీ వాసులు శ్రీ దస్తయ్య శ్రీ పవన్ కుమార్ శ్రీ కుమారి శివాని శ్రీమతి కౌసల్య మరియు గురుకులం ఉపాధ్యాయురాలిగా ఎంపికైన శ్రీమతి సరోజ వీరిని కమతం రాజేందర్ రెడ్డి నగర్ కాలనీవాసులు ఘనంగా సన్మానించడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో కాలనీ చైర్మన్ శ్రీ రామ్ రెడ్డి సెక్రెటరీ వెంకటయ్య సార్ సలీం సార్ అంజన్న సార్ సత్తయ్య సార్ మరియు సత్యనారాయణ సార్ మరియు మాజీ ఎంపీపీ శ్రీమతి శాంతి రంగయ్య గారు మరియు చింతకింది కేశవులు యువకులు మాజీ సర్పంచ్ పాల్గుణ శ్రీనివాస్ రెడ్డి, వి ఆర్ ఓ రమేష్ యువకులు మహిళలు పాల్గొన్నారు

# ప్రతిపక్షాల ఉడత ఊపులకు అభివృద్ధి కార్యక్రమాలు ఆపము బట్టి

## ప్రజా గొంతుక న్యూస్//బోనకల్ ప్రతినిధి//మంద అశోక్



ఖమ్మం జిల్లా మధిర నియోజకవర్గం లోని బోనకల్లు మండలం గోవిందాపురంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ కాంప్లెక్స్ నిర్మాణ పనులకు శంకుస్థాపన అనంతరం ఏర్పాటు చేసిన సభలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు మాట్లాడుతూప్రపంచ స్థాయిలో పోటీపడే మానవ వనరులను భవిష్యత్తు తరాలకు అందించాలనే ఆలోచనతోనే ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మాణం పనులకు భూమి పూజ చేస్తున్నాం.సమాజాన్ని కులాలు, మతాలకు అతీతంగా ఉమ్మడి కుటుంబం గా ముందుకు తీసుకువెళ్లాలనే కాంగ్రెస్ మూల సిద్ధాంత అనుభవంతోనే ఈ పాఠశాలల నిర్మాణానికి ఆలోచన చేసాంరాష్ట్రంలో విద్య, వైద్య రంగాల్లో విప్లవాత్మక మార్పులు తెచ్చేందుకు విధానాలు రూపొందిస్తున్నాం ఇంటిగ్రేటెడ్ పాఠశాలలు వస్తే ప్రస్తుతం ఉన్న ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, జనరల్ రెసిడెన్షియల్ పాఠశాలలు ఎత్తివేస్తారన్న భావనలో కొందరు ఉన్నారు. అవి కొనసాగుతాయి.వాటికి శాశ్వత భవనాలు నిర్మిస్తాం.ప్రజాస్వామ్య తెలంగాణలో సమ సమాజం లక్ష్యాలకు అనుగుణంగా ఈ రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుంది నేను ప్రభుత్వ పాఠశాలలోనే చదువుకున్న.నేను ఎదుర్కొన్న చిన్న ఇబ్బంది కూడా మరొకరు ఎదుర్కోవద్దన్న ఆలోచనతో ప్రతి చిన్న విషయాన్ని గమనంలో పెట్టుకొని ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల నమూనా లను రూపొందించాం. ప్రతి తల్లి కోరికను మనసులో పెట్టుకొని నేను ,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ డిజైన్లు రూపొందించాం. మంత్రిమండలిలో చర్చించి కార్యాచరణ రూపొందించాం.ప్రభుత్వ పాఠశాలలో కరెంటు, నీళ్లు వంటి ప్రాథమిక సమస్యలు తీర్చేందుకు 1100 కోట్లు కేటాయించి ఆ పనుల బాధ్యతలు డ్వాక్రా సంఘాలకు అప్పగించాం. విద్యాసంస్థలు కరెంటు బిల్లు కట్టాల్సిన పని లేకుండా ఏర్పాటు చేసి ఇబ్బందులు తొలగించాం. పదేళ్లుగా పదోన్నతులకు నోచుకోని 21,419 ఉపాధ్యాయులకు ప్రమోషన్లు కల్పించి నమ్మకాన్ని సృష్టించాము. 34,706 మంది ఉపాధ్యాయులను పారదర్శకంగా బదిలీ చేసి సమస్యలు పరిష్కరించాం.ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ ఆలోచన ప్రకటించగానే అంత ఆశ్చర్యపోయారు. ఒక ఏడాదిలోనే ఐదు వేల కోట్లు ఖర్చు చేస్తాం అంటే సాధ్యం అయ్యే పనేనా అన్నారు నవ్వుకున్నారు. గత ప్రభుత్వం మూడు లక్షల కోట్ల బడ్జెట్లో ఈ రంగానికి కేటాయించింది కేవలం 73 కోట్లు మాత్రమే అన్నారు .చిత్తశుద్ధి, సంకల్ప బలంతో చేసే పని మంచిదైతే సాధ్యం కానిది లేదని మేము నిరూపించాం. రాష్ట్రవ్యాప్తంగా ఒకే రోజు 30 ఇంటిగ్రేటెడ్ పాఠశాలలకు భూమి పూజ చేశాం. సీఎం రేవంత్ రెడ్డి షాద్నగర్లో, నేను గోవిందాపురంలో రాష్ట్రవ్యాప్తంగా మంత్రులు ఎమ్మెల్యేలు వారి వారి నియోజకవర్గాల్లో ఏకకాలంలో భూమి పూజలు చేశారు. ఏడాది మొత్తంగా శంకుస్థాపనలు చేయకుండా ఒకేసారి పెద్ద మొత్తంలో శంకుస్థాపనలు చేయడం మా చిత్తశుద్ధికి నిదర్శనం ప్రపంచంలో అనేక సమస్యలకు పరిష్కారం, అసమానతలు లేని సమాజ నిర్మాణానికి విద్య ప్రధానం. అందుకే కార్పొరేట్ పాఠశాలలను తలదన్నే రీతిలో సకల సౌకర్యాలతో ఇంటిగ్రేటెడ్ పాఠశాలలను నిర్మిస్తున్నాం స్థల సేకరణ, వాతావరణం, అన్ని అంశాలను సాంకేతిక పద్ధతుల్లో అధ్యయనం చేసి డిజైన్లు రూపొందించిన తర్వాతే భూమి పూజలు చేస్తున్నాం.మంచి కార్యక్రమాన్ని విజయదశమి రోజు ప్రారంభించుకుంటాం.రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ఇందిరమ్మ ప్రభుత్వం కూడా సమాజ మార్పునకు మూలమైన, విద్యావ్యవస్థలో విప్లవాత్మక మార్పులు తెచ్చేందుకు ఈరోజు ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ పనులకు రాష్ట్రవ్యాప్తంగా భూమి పూజ చేస్తున్నాం అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కమల్లు అన్నారు. మన పిల్లలు ప్రపంచ స్థాయిలో పోటీపడే విధంగా సిలబస్ తోపాటు సకల సౌకర్యాలు కల్పిస్తూ ఇంటిగ్రేటెడ్ పాఠశాలలు నిర్మిస్తున్నామని తెలిపారు. ప్రపంచంతో పోటీ పడే మానవ వనరులను భవిష్యత్తు తరాలకు అందించాలనే ఆలోచనలోంచి వచ్చిందే ఇంటిగ్రేటెడ్ పాఠశాలల నిర్మాణం అన్నారు. సమాజాన్ని కులాలు, మతాలకు అతీతంగా ఉమ్మడి కుటుంబంగా ముందుకు తీసుకువెళ్లాలనే కాంగ్రెస్ మూల సిద్ధాంత అనుభవంతోనే ఇంటిగ్రేటెడ్ పాఠశాలల నమూనాలు రూపొందించినట్టు తెలిపారు. మేం ప్రకటించగానే ఇది సాధ్యమా, ఇన్ని పాఠశాలలు ఎలా నిర్మిస్తారు, నిధులు ఎలా సమకూరుస్తారు.. అంటూ ప్రతిపక్షాలు నవ్వులాటగా చూసాయి. విద్య , వైద్య రంగంలో విప్లమాత్మక మార్పులు తీసుకురావాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. అందుకు అనుగుణంగా బడ్జెట్లో నిధులు కేటాయించి ప్రపంచంతో పోటీ పడేలా విధానాలను రూపొందిస్తున్నాం అన్నారు. గత ప్రభుత్వం మూడు లక్షల కోట్ల బడ్జెట్లో ఈ రంగంలో 73 వేల కోట్లు ఖర్చు చేస్తే.. మా ప్రభుత్వం ఒక్క ఏడాదిలోనే 5,000 కోట్లు ఖర్చు చేస్తామని ప్రకటించింది.. ప్రకటించగానే ఇది సాధ్యమా అని అంతా ఆశ్చర్యపోయారు గతంలో ప్రకటనలు చేసి ఏడాది పొడుగునా స్కూల్స్ పనులకు శంకుస్థాపనలు చేసేవారు.. సీఎం రేవంత్ రెడ్డి, క్యాబినెట్ సహచరులు అంతా కూర్చొని చర్చించి ఒకే రోజు 30 పాఠశాలలకు శంకుస్థాపనలు చేయాలని నిర్ణయించాము అని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి షాద్నగర్లో, నేను లక్ష్మీపురంలో, సహచర మంత్రులు, ఎమ్మెల్యేలు వారి వారి నియోజకవర్గాల్లో ఈరోజు భూమి పూజలు చేశారు. ఇది మా చిత్తశుద్ధికి నిదర్శనం అన్నారు. సంవత్సరాల తరబడి బిల్డింగులు కట్టడం కాదు వచ్చే విద్యా సంవత్సరానికి కొత్త భవనాలు అందుబాటులోకి తీసుకువస్తాం. పాఠశాలల ప్రకటనకు మూడు నెలల ముందే సీఎం రేవంత్ రెడ్డి నేను తీవ్ర కసరత్తు చేసాం. పాఠశాలలో సౌకర్యాలు ఎలా ఉండాలి, సిలబస్ ఏంటి, నైతిక విలువలు పెంపొందించడం ఎట్లా, కేవలం విద్యకే పరిమితం కాకుండా ఎక్స్ట్రా కరికులర్ యాక్టివిటీస్, బయటి ప్రపంచంలో ఏదో జరుగుతోంది మేము ఏదో కోల్పోతున్నాము అన్న భావనలో ఇంటిగ్రేటెడ్ పాఠశాలల విద్యార్థులు ఉండరాదు అన్న ఆలోచనతో ఓపెన్ థియేటర్లకు ప్రణాళికలు రూపొందించాము సకల సదుపాయాలు ఉన్నాయి అనుకున్న తర్వాతే భూమి పూజకు నిర్ణయం తీసుకున్నాం అని వివరించారు. ఇంటిగ్రేటెడ్ పాఠశాలల నిర్మాణం మొత్తం సైంటిఫిక్ పద్ధతుల్లో జరుగుతుంది. స్థల సేకరణ, గత 25 ఏళ్లలో స్థానికంగా వాతావరణం ఎట్లా ఉంది, తేమశాతం ఎలా ఉంటుంది, సూర్యుడు ఉదయం ఏ పొద్దునుంచి సాయంత్రం ఏ పొద్దువైపు వాగుతాడు, పిల్లలకు సూర్యరశ్మి అందుబాటులోకి రావడం, భవనంలోకి గాలి ప్రవేశం, స్థానిక వనరులను అధ్యయనం చేసి డిజైన్లు రూపొందించారు. ఆ డిజైన్ లే 3డి రూపంలో మీ ముందు ప్రదర్శించారు అని తెలిపారు. విద్య అంటే పాఠాలు బోధించడం, సారాన్ని ఎక్కించుకోవడమే కాదు ఒక మనిషిని, వ్యవస్థను సమగ్రంగా మార్చే అద్భుత ఆయుధమే విద్య. విద్య అంతిమ లక్ష్యం విముక్తి అంటాడు ఫాలో ఫెయిరీ. అసమానతలు లేని సమాజ నిర్మాణానికి, సమాజంలోని అనేక రుగ్మతల పరిష్కారానికి విద్య ప్రధాన ఆయుధం, ప్రపంచంతో పోటీపడే మానవోనరులను తయారు చేయడమే తెలంగాణ ప్రభుత్వ లక్ష్యం అన్నారు. తెలంగాణ ఇంటిగ్రేటెడ్ పాఠశాలల్లో అన్ని వర్గాలకు అడ్మిషన్లు కల్పిస్తాం, అందరికీ ఒకే క్రీడా ప్రాంగణం, డైనింగ్ హాల్, వినోదం కోసం ఓపెన్ ఆడిటోరియం, ఆటల కోసం క్రికెట్, ఫుట్ బాల్ స్టేడియం, ఇది కోల్పోయాం అనే బాధ ఏ విద్యార్థికి కలవకుండా సకల సౌకర్యాలు కల్పిస్తున్నాం అని వివరించారు. ప్రభుత్వ పాఠశాలలో కరెంటు, నీళ్లు, కనీసం తలుపులు కూడా లేకుండా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వాటిని బాగు చేద్దాం అంటే నిధుల కొరత ఉంది. అయినా మేం రాగానే ప్రభుత్వ పాఠశాలలో మైనర్ రిపేర్ ల కోసం 11,00 కోట్లు కేటాయించి, ఆ పనులు పూర్తి చేసే బాధ్యతను స్థానిక డ్వాక్రా సంఘాలకు అప్పగించామని తెలిపారు. పాఠశాలలో డిజిటల్ క్లాస్ రూమ్ లు, కంప్యూటర్లు, ఫ్యాన్లు ఏర్పాటు చేస్తున్నాం అయితే కరెంట్ బిల్లు కట్టకపోవడంతో అవి పని చేయడం లేదని మా దృష్టికి వచ్చింది. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం ఈ అంశంపై ఆలోచన చేసి ఏ పాఠశాల కూడా కరెంటు బిల్లు కట్టాల్సిన పని లేకుండా ఏర్పాటు చేశాం అని తెలిపారు. విద్యా వ్యవస్థ నిర్వీర్యం అవుతుంటే ఆలోచించాం, సమీక్ష చేశాం. గత పది సంవత్సరాలుగా పదోన్నతులు, బదిలీలు లేక ఉపాధ్యాయులు ఇబ్బందులు పడుతున్నారని గుర్తించి ఒకేసారి 21,419 మంది ఉపాధ్యాయులకు పదోన్నతులు, 34,706 మంది ఉపాధ్యాయులకు పారదర్శకంగా బదిలీలు నిర్వహించి వారికి నమ్మకాన్ని, భరోసాను కలిగించామని తెలిపారు. ఇంటిగ్రేటెడ్ పాఠశాలలు వస్తే ప్రస్తుతం ఉన్న ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, జనరల్ రెసిడెన్షియల్ పాఠశాలలు ఎత్తివేస్తారన్న భావనలో కొంతమంది ఉన్నారు. ఇప్పటికే కొనసాగుతున్న అన్ని రెసిడెన్షియల్ పాఠశాలకు సొంత భవనాలు నిర్మిస్తాం, అవి అన్ని కొనసాగుతాయని తెలిపారు. ప్రస్తావ ఉన్న రెసిడెన్షియల్ పాఠశాలలు కళ్యాణ మండపాలలో, అద్దె భవనాల్లో కొనసాగుతున్నాయి. ఒకే చోట తిండి, అక్కడే భోజనంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని వివరించారు. ప్రజల కోసం ప్రాణాలర్పించిన చరిత్ర మధిర నియోజకవర్గం ప్రజలది. నిజాం సర్కార్ కు వ్యతిరేకంగా ప్రాణాలు ఒడ్డీ పోరాటం చేశారు, తెలంగాణ ప్రజలకు విముక్తి కల్పించారు. వారు కలలు కన్నా సమ సమాజము, విశాలాంధ్రలో ప్రజారాజ్యం.. ప్రజా తెలంగాణలో ఆ లక్ష్యాలను అమలు చేసి చూపిస్తామన్నారు. సంపద సృష్టిస్తాం సంపదను పంచుతాం అంతా బాగుండాలి ఎదగాలి అన్నదే ఇందిరమ్మ రాజ్య లక్ష్యం అన్నారు. అభివృద్ధి పనులపై వరుస నిర్ణయాలు వెలువడుతుంటే కొందరు అడ్డంకులు సృష్టించే ప్రయత్నం చేస్తున్నారు.. ప్రతిపక్షాల ఉడత ఊపులకు మా అభివృద్ధి కార్యక్రమాలను ఆపము అన్నారు. మాది ప్రజా ప్రభుత్వం, మాకు ఎలాంటి బేసిజాలు లేవు ప్రజలకు మంచి జరుగుతుంది అనుకుంటే ప్రతిపక్షాలు ఏ విషయాన్ని అయినా మా దృష్టికి తీసుకు రావచ్చు, వాటిని తూచా తప్పకుండా పాటిస్తాం అన్నారు.నేను ప్రభుత్వ పాఠశాలలోనే చదివా.. అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నాను.. నాలాగా మరొకరు ఇబ్బంది పడొద్దు అని ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ డిజైన్ లు రూపొందించే క్రమంలో ప్రతి చిన్న విషయం పైన దృష్టి పెట్టినట్టు తెలిపారు. లక్ష్మీపురం లో ఉండే నేను చదువుకోడానికి మూడో తరగతి నుంచి దగ్గర్లో ఉన్న వైరాకు ఏడు కిలోమీటర్లు నడుచుకుంటూ వెళ్లేవాడినని తన అనుభవాన్ని పంచుకున్నారు. ఒకటో తరగతి నుంచి 5వ తరగతి వరకు సింగల్ టీచర్, అన్ని తరగతులకు ఆయనే పాఠాలు చెప్పేవారు. మోకాళ్ళ లోతు నీళ్లు, గుట్టల మీదుగా నడుచుకుంటూ, రోడ్లు దాటుకుంటూ వైరా దాకా వెళ్లి చదువుకునే వాడిని.. నా బిడ్డ వాగు, రోడ్డు దాటుకుంటూ ఎట్లా బడికి పోతాడు, ఎలా తిరిగి వస్తాడు అని తల్లిదండ్రులు ఆందోళన చెందే వారు. మా అమ్మ నాకు స్నానం చేయించి, బట్టలు ఎసి, తలదువ్వి చేయి పట్టుకొని నడిపించుకుంటూ వచ్చేది.. నేను బడికి వెళ్లి తిరిగి వచ్చేవరకు ఎదురుచూస్తూ ఉండేదని తన అనుభవాన్ని పంచుకున్నారు. ప్రతి తల్లి కోరికను మనసులో పెట్టుకొని ఈ పాఠశాలలకు నేను, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూర్చొని డిజైన్లు చేసినట్టు తెలిపారు. ఈ క్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తనకున్న అనుభవాలను సైతం పంచుకున్నారని వివరించారు. తాను పుట్టిన కొండారెడ్డిపల్లి నుంచి బయటికి వచ్చి చదువుకోవడంతో ఇంతగా ఎదిగాను.. నా అంతటి నాలెడ్జి ఉన్న ఎందరో నా వయసు వారు కొండారెడ్డిపల్లి లోనే ఉండడంతో వారు ఎదగలేకపోయారని.. అలాగే అక్కడే ఉండిపోయారని సీఎం తన అనుభవాన్ని పంచుకున్న విషయాన్ని భట్టి వివరించారు. మార్పుకు విద్య కారణమని మేమిద్దరం ఆలోచించి మంత్రి మండలి లో చర్చించి.. రూపొందించిన డిజైన్లను ఖరారు చేసినట్టు వివరించారు రాష్ట్రం ప్రగతి శీలంగా ఉండాలనుకునేవారు, రాష్ట్రంలో సమూలంగా మార్పులు కోరుకునేవారు మాతో కలిసి రావాలి మన బదులు ప్రపంచంతో పోటీపడేలా తయారు చేసుకుందామని పిలుపునిచ్చారు. మధిర నియోజకవర్గ ప్రజలు ఆలోచించి నాకు ఓటు వేసి గెలిపించి పంపడం ద్వారా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ వంటి ఆలోచనలు చేయగలుగుతున్నాను. రాష్ట్రవ్యాప్తంగా అమలు చేయగలుగుతున్నాం.. ఈ మంచి పనుల్లో మధిర నియోజకవర్గంలోని ప్రతి పౌరునికి వాటా ఉంటుందని తెలిపారు.



## రైతుసోదరులందరికి విజయదశమి శుభాకాంక్షలు

చెడుపై మంచి సాధించిన విజయమే విజయదశమి

శ్రీ మహేశ్వర రైతు డిపో బోరునర్సాపురం యజమాని పూసల చందు



ప్రజా గొంతుక // మంగపేట //మంగపేట మండలం బోరునర్సాపురం లోని శ్రీ మహేశ్వర రైతు డిపో యజమాని పూసల చందు రైతుసోదరులకు విజయదశమి శుభాకాంక్షలు తెలియజేస్తూ ఈ విదంగా మాట్లాడారు.చెడుపై మంచి సాధించిన విజయమే విజయదశమి వేదికగా ప్రాచుర్యంలోకి వచ్చిందని అన్నారు.చరిత్ర ఇతిహాసాలు పురాణాల ఆధారంగా చెడుపై మంచి సాధించినందుకు సంకేతం గానే ప్రజలు విజయదశమి వేడుకలు జరుపుకుంటున్నారని గుర్తు చేశారు.మండల ప్రజలు నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తూ దుర్గామాతకు ప్రత్యేక పూజలు చేయడం గొప్ప విషయం అన్నారు.సమాజంలో దైవ అనుగ్రహంతోనే మానవజాతి మనుగడ ఉంటుందని అభిప్రాయపడ్డారు.తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలు ఉట్టిపడే విధంగా విజయదశమి వేడుకలు ప్రజలు జరుపుకోవాలని సూచించారు.జమ్మి చెట్టు కొమ్మ పాలపిట్టల సాక్షిగా ప్రతి ఒక్క కుటుంబంలో ఆనందోత్సవాలు ఉండాలని కోరుకున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా మంగపేట రైతన్నలకు ప్రజలందరికీ విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు..

## దసరా పండుగ ను ప్రశాంతంగా జరుపుకోవాలి





జమ్మికుంట పట్టణ సిఐ వరగంటి రవి ప్రజా గొంతుక న్యూస్/జమ్మికుంట టౌన్

దసరా పండుగను ప్రశాంతంగా జరుపుకోవాలని జమ్మికుంట పట్టణ సీఐ వరగంటి రవి మోత్కులగూడెం గ్రామ ప్రజలకు సూచించారు. మోత్కులగూడెంలో గ్రామ పెద్దలు ప్రజల తో సిఐ సమావేశం నిర్వహించి దసరా పండుగ సందర్భంగా ఎలాంటి గొడవలు జరగకుండా చూసుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని సిఐ తెలిపారు. ఎవరైనా రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేసిన అనవసరమైన గొడవలకు తెరలేపిన చట్టపరమైన కేసులు నమోదు చేస్తామని సిఐ సూచించారు. ప్రజలందరూ కూడా ప్రశాంతమైన వాతావరణంలో దసరా పండుగ నిర్వహించుకొని మిగతా వారికి ఇబ్బంది కలగకుండా సంతోషంగా ఉండాలని సిఐ తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు పొనగంటి మల్లయ్య పిఎసిఎస్ చైర్మన్ పొనగంటి సంపత్ పొనగంటి సారంగం బిట్ల మోహన్ పొనగంటి విజయ మల్లయ్య గ్రామ పెద్దలు తదితరులు ఉన్నారు. దసరా పండుగ సందర్భంగా మండల ప్రజలందరికీ సీఐ వరగంటి రవి ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. విజయదశమి మీ జీవితాల్లో విజయాలను చేకూర్చాలని ఆయన తెలిపారు.

## తెలంగాణ ప్రజలందరికీ విజయదశమి

## శుభాకాంక్షలు.ఐ.ప్రభాకర్

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

చెడుపై మంచి సాధించిన విజయమే విజయదశమి

టీ.జే.ఎం.యు యూనియన్ తరపున తెలంగాణ ప్రజలకు.

పాత్రికేయ మిత్రులకు విజయదశమి శుభాకాంక్షలు



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం ఐ ప్రభాకర్ టీ.జే.ఎం.యు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు పత్రిక ప్రకటన చేస్తూ మాట్లాడారు.చెడుపై మంచి సాధించిన విజయమే విజయదశమి వేదికగా ప్రాచుర్యంలోకి వచ్చిందని అన్నారు.చరిత్ర ఇతిహాసాలు పురాణాల ఆధారంగా చెడుపై మంచి సాధించినందుకు సంకేతం గానే ప్రజలు విజయదశమి వేడుకలు జరుపుకుంటున్నారని గుర్తు చేశారు.తెలంగాణ రాష్ట్ర ప్రజలు. పాత్రికేయ మిత్రులకు యూనియన్ సభ్యులకు దసరా శుభాకాంక్షలు తెలియజేశారు.నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తూ దుర్గామాతకు ప్రత్యేక పూజలు చేయడం గొప్ప విషయం అన్నారు.సమాజంలో దైవ అనుగ్రహంతోనే మానవజాతి మనుగడ ఉంటుందని అభిప్రాయపడ్డారు.తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలు ఉట్టిపడే విధంగా విజయదశమి వేడుకలు ప్రజలు జరుపుకోవాలని సూచించారు.జమ్మి చెట్టు కొమ్మ పాలపిట్టల సాక్షిగా ప్రతి ఒక్క కుటుంబంలో ఆనందోత్సవాలు ఉండాలని కోరుకున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా యూనియన్ ప్రతి సభ్యుడు యూనియన్ బలోపేతానికి కృషి చేయాలని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ. పాత్రికేయ మిత్రులకు మరోసారి యూనియన్ సభ్యులకు విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు.

## నేడే విజయదశమి పర్వదినం

ప్రజలందరికీ విజయ దశమి పండుగ శుభాకాంక్షలు

శ్రీ అన్నపూర్ణ సహిత విశ్వనాథ స్వామి దేవాలయం ప్రధాన అర్చకులు వలివేటి వీరభద్ర శర్మ



ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట: నేడు విజయదశమి పర్వదినాన్ని ప్రజలందరు భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని ప్రజలందరికీ విజయదశమి పండగ శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు శ్రీ అన్నపూర్ణ సహిత విశ్వనాథ స్వామి దేవాలయం ప్రధాన అర్చకులు, అర్చక సంఘం ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షుడు వలివేటి వీరభద్ర శర్మ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో జరుపుకునే అతి పెద్ద పండుగ విజయ దశమి అని దుర్గాదేవి మహిషాసురుడనే రాక్షసున్ని తొమ్మిది రోజులు యుద్ధం చేసి అతనిని వధించి విజయాన్ని పొందిన సందర్భంగా దేవి శరన్నవరాత్రులలో చివరి రోజు అయిన 10వ రోజున దక్షిణ భారతదేశంతో పాటు తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో జరుపుకొనే పండుగ ను అత్యంత భక్తిశ్రద్ధలతో సాంప్రదాయపద్ధంగా విజయదశమి(దసరాపండుగ)ను నిర్వహించుకోవాలని సూచించారు. దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలను అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించినట్లు తెలిపారు.

# గిరిజన రైతులకు అండగా నిలిచిన అధికారులుకు

ధన్యవాదాలు తెలిపిన ఊకే రవి

పోడు భూముల పట్టాల మంజూర కై కృషిచేసిన ఐఏఎస్ అధికారులు

నియోజకవర్గం లో పలు గ్రామాల రైతులకు హక్కు పత్రాలు మంజూరు

ప్రజా గొంతుక అక్టోబర్ 11 అశ్వరావుపేట నియోజకవర్గం ప్రతినిధి



అశ్వరావుపేట నియోజకవర్గం లో గిరిజన పోడు భూముల రైతుల పక్షాన మొదటి నుంచి పట్టాలు మంజూరు చేయుటకు గిరిజనుల తరుపున కృషిచేసిన ఊకే రవిని అభినందించిన వివిధ శాఖల అధికారులు,గిరిజనులు అశ్వరావుపేట నియోజకవర్గంలోని ములకలపల్లి మండలంలో పలు గ్రామాల్లో గుట్టగూడెం,మంగలిగుట్ట చౌటిగూడెం అలాగే దమ్మపేట లోని మొండివరే,దురదపాడు,గండుగులపల్లి అలాగే నియోజకవర్గంలో మరికొంత మందికి ఇంకా 1500 మందికి అటవీ భూముల హక్కులు మంజూరు చేయుటకు అప్పటి గిరిజన సంక్షేమ శాఖ కమిషనర్ జడ్ చొంగ్తు మేడం,అలాగే అప్పటి కలెక్టర్ అనుదీప్ ఐటీడీఏ పీవో ప్రతిక్ జైన్ పై పలు గ్రామాల గిరిజనులకు చేసిన సేవలు ఎప్పటికీ మరువలేనివని నేడు హక్కులు మంజూరు అయ్యాయి అంటే వారి పాత్ర ముఖ్యమని,అలాగే ఆరోజు పైన తెలిపిన వారికి హక్కులు మంజూరు కాలేదు అని,రెండుసార్లు అప్పటి గిరిజన సంక్షేమ శాఖ కమిషనర్ గారిని దగ్గరికి వెళ్లి ఆదివాసి సేన నాయకులు ఊకె రవి ఆధ్వర్యంలో కలవగా సానుకూలంగా స్పందించి చట్ట ప్రకారంగా చర్యలు తీసుకొని హక్కులు మంజూరు చేయాలని కలెక్టర్ మరియు ఇతర అన్ని శాఖల అధికారులకు ప్రత్యేక చొరవ తీసుకొని ఫోన్ చేయడం అలాగే ఆదివాసి సేన నాయకులు ఊకె రవి అక్కడ ఫైల్ ను అధికారుల సమన్వయంతో చట్ట ప్రకారంగా 10.07.2023 నాడు డిఎల్సీ జిల్లా స్థాయి కమిటీ అధికారులు కూర్చొని హక్కులు నిర్ధారించి హక్కులు మంజూరు చేయడం జరిగింది.అనేకసార్లు అధికారులు కచ్చితంగా చట్టప్రకారం ఉంటే హక్కులు చేసి పెట్టే బాధ్యత మాది అని చెప్పిన విధంగానే ఈరోజు హక్కులు రావడం జరిగిందని పైన తెలిపిన ప్రతి ఒక్క అధికారికి ఆదివాసి సమాజం తరపున నాయకులు ఊకే రవి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నారని వారు చేసినటువంటి పని వలన గిరిజనులు ఎప్పటికీ మరిచిపోలేరు అని వారు కొని యాడారు.ఎన్నికలు అయిపోయిన తర్వాత మంజూరు అయినటువంటి మెమోలు ఇస్తామని చెప్పి ఈరోజు చెప్పిన విధంగానే ఇవ్వడం జరిగిందని, మరొక్కసారి ఆదివాసి సమాజం తరపున ప్రత్యేకమైనటువంటి కృతజ్ఞతలు తెలుపుతున్నాము అని వారు తెలిపారు.ప్రభుత్వం,ప్రభుత్వ అధికారులు ఆదివాసీల కోసం జీతాలు తీసుకొని ఉద్యోగం చేస్తున్నామని వారి ప్రయోజనాల కోసం మాత్రమే ఐటిడిఏ పని చేయాలని ఎవరికి కూడా డబ్బులు ఇవ్వవద్దని అలాంటి వ్యక్తులను మీరు అలవాటు చేయవద్దు అని గతంలో పిఓ గారు సూచించారు అని,వీటిని అడ్డుపెట్టుకొని కొంతమంది అక్రమార్కులు గతం లోనే మంజూరు అయిన హక్కులను,పట్టాలను అడ్డుపెట్టుకొని రేషన్ కార్డు,ఆధార్ కార్డు లింక్ చేస్తామని,సిస్టమ్ లో పని ఉన్నదని ఇంకా రకరకాల కారణాలతోటి ఎకరానికి ఇంత డబ్బులు చొప్పున గతంలో వసూలు చేయడం ప్రారంభించారని,దానిని గమనించిన ఐటీడీఏ పీవో గారు ఇట్టి విషయం మీద సమగ్ర విచారణ చేయాలని కొంతమందిని నిజ నిర్ధారణ కోసం కాస్త సమయం తీసుకున్నారని,గతంలో కూడా మేము పట్టాలు ఇప్పిస్తాం అని రకరకాల రాజకీయ నాయకులు మీ దగ్గరకు వచ్చి రాజకీయాలు చేయడానికి వచ్చి డబ్బులు వసూలు చేయడానికి ప్రయత్నిస్తే ఎవరు ఇవ్వవద్దని నేరుగా ఐటీడీఏ పీఓ గారిని కలవాలని అనేకసార్లు గిరిజనులకు తెలియజేశారు అని,ఇప్పుడు కూడా మధ్యలో ఎటువంటి బ్రోకర్లు లేకుండా నేరుగా ఎవరైతే పట్టాదారుడు,హక్కుదారుడు ఉన్నారో వారికి మాత్రమే ఇస్తున్నామని తెలియజేశారని వారు తెలిపారు.ఇప్పుడు కూడా ఎప్పుడో చట్టప్రకారంగా మంజూరు అయిన వాటి విషయంలో రాజకీయం చేయాలని చూశారని ఎవరికో పుట్టిన బిడ్డకు నేనే తండ్రిని అని చెప్పుకోవడానికి ప్రయత్నించారని కానీ తేదీలు, ఆధారాలతో సహా ఉన్నాయని ఎవరు ఎన్ని వేషాలు వేసిన నిజాన్ని మార్చలేరని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆదివాసి సేన నాయకులు సోడే శ్రీను, వగ్గెల వెంకటేశ్వర్లు,అశ్వరావుపేట మండల అధ్యక్షులు సోందేం సుమన్ బాబు,నాయకులు కురసం బాబురావు కనితి వెంకటేష్ స్థానం శివ కొరస సహదేవుడు కీసరి నాగేశ్వరరావు తాటి లక్ష్మడు కురసం రమేష్ కుంజ ప్రేమ్ కుమార్ సోడియం సీతారాములు కొరస వెంకటేష్ రామకృష్ణ ములకలపల్లి మండలం చౌటీగూడెం గ్రామంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో తదితర నాయకులు పాల్గొన్నారు.

## మతోన్మాద విధానాలు దేశానికి ప్రమాదకరం

సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చా వెంకటేశ్వర్లు.

ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం:





మతోన్మాద విధానాలు దేశానికి ప్రమాదకరమని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చా వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని కె వీరభద్రపురం గ్రామంలో పూసం వెంకన్నబాబు అధ్యక్షతన నిర్వహించిన గ్రామ శాఖ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని కామ్రేడ్ సీతారాం ఏచూరి ప్రాంగణంలో సిపిఎం పార్టీ జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లౌకిక వాదానికి భిన్నంగా కొన్ని పార్టీలు మతోన్మాదాన్ని ప్రోత్సహించడం దేశానికి అత్యంత ప్రమాదకరమని అన్నారు. అమెరికా ప్రపంచవ్యాప్తంగా వివిధ దేశాల మధ్య యుద్ధాలను సృష్టిస్తుండగా, కమ్యూనిస్టు చైనా ప్రభుత్వం శాంతి స్థాపనకు కృషి చేస్తుందన్నారు. ఇజ్రాయిల్ ఎఇరాన్ మధ్య ఉక్రెయిన్- రష్యా మధ్య యుద్ధాలను అమెరికా ప్రోత్సహిస్తుందని విమర్శించారు. లౌకిక రాజ్యంగా ఉన్న మన దేశానికి బిజెపి ప్రభుత్వం మతతత్వ విధానాలను అంటగడుతుందని దీనివల్ల భారత పౌరులకు తీవ్ర నష్టం జరుగుతుందన్నారు. యూపీఏ వన్ ప్రభుత్వానికి కమ్యూనిస్టులు మద్దతు పలికారని, ఆ సమయంలో దేశంలోని పేద ప్రజలకు ఉపయోగపడే అనేక చట్టాలు వచ్చాయని అన్నారు. అందులో ఉపాధి హామీ పథకం చట్టం, అటవీ హక్కుల చట్టం, సమాచార హక్కు చట్టం, కార్మికుల చట్టాలు వచ్చాయని అన్నారు. ఈ సమయంలో ఏ ఒక్క మంత్రిపై అవినీతి ఆరోపణలు లేవని అన్నారు. యూపీఏ 2 ప్రభుత్వంలో కమ్యూనిస్టుల ప్రమేయం లేకుండానే కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిందని, ఫలితంగా అనేకమంది మంత్రులు అవినీతితో జైలుకు వెళ్లారన్నారు,బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను సీతారాం ఏచూరి జాతీయ స్థాయిలోకి లౌకిక పార్టీలను జాతీయ స్థాయిలో ఐక్యం చేసి తిప్పి కొట్టారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణలో హైదరాబాద్లో పేద ప్రజల ఇళ్లను కూల్చుతుందని, ఈ చర్యలను సిపిఎం తీవ్రంగా వ్యతిరేకిస్తుందని స్పష్టం చేశారు. రైతులకు రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేస్తానని కాంగ్రెస్ ఎన్నికల సమయంలో ప్రకటించిందని కానీ ప్రస్తుతం కేసీఆర్ చేసిన విధంగానే కాంగ్రెస్ ప్రభుత్వం కూడా రైతులను మోసం చేస్తుందని విమర్శించారు. అనంతరం నూతన శాఖ కార్యదర్శిగా పి అచ్చిరాజును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు యలమంచి వంశీకృష్ణ, మర్మం చంద్రయ్య, పి వెంకన్న బాబు, కాక బుచ్చిరాజు, ఆల రమేష్, పి శివరామకృష్ణ, ఇస్తారయ్య, కనితి రాజమ్మ, పూసం రంగమ్మ, వెంకటరమణతదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారి ఆశీస్సులు అందరిపైన ఉండాలి





కుల్కచర్ల,ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య): వికారాబాద్ జిల్లా పరిగి పట్టణ కేంద్రంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా డిపోలో ప్రతిష్టించిన దుర్గమాత అమ్మవారిని డిపో స్టాఫ్ వారు దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దుర్గా దేవి అమ్మవారి ఆశీస్సులు పరిగి నియోజకవర్గ ప్రజలందరిపైన ఎల్లప్పుడూ ఉండాలని ప్రజలంతా సుఖ సంతోషాలతో సుభిక్షంగా ఉండాలని వారు కోరుకున్నట్లు తెలిపారు.అదేవిధంగా ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని అన్నారు. గ్రామంలోని ప్రజలంతా తొమ్మిది రోజుల పాటు అమ్మవారిని భక్తి శ్రద్దలతో పూజించి అమ్మవారి కృపకు పాత్రులు అయ్యారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎస్ స్టి సోమల,డీసీ వెంకటయ్య,జీవీకే రెడ్డి,శ్రీనివాస్,ఎల్లయ్య, కండక్టర్ చంద్రయ్య,సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# విజయదశమి శుభాకాంక్షలు..

**చెడుపై మంచి సాధించిన విజయమే విజయదశమి**
**సొసైటీ చైర్మన్ కనకం మొగులయ్య**
**కుల్కచర్ల,ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య):**



వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలో డీసీసీబి డైరెక్టర్, సొసైటీ చైర్మన్ కనకం మొగులయ్య పత్రిక ప్రకటన చేస్తూ ఈ విదంగా మాట్లాడారు.చెడుపై మంచి సాధించిన విజయమే విజయదశమి వేదికగా ప్రాచుర్యంలోకి వచ్చిందని అన్నారు.చరిత్ర ఇతిహాసాలు పురాణాల ఆధారంగా చెడుపై మంచి సాధించినందుకు సంకేతం గానే ప్రజలు విజయదశమి వేడుకలు జరుపుకుంటున్నారని గుర్తు చేశారు.తెలంగాణ రాష్ట్ర ప్రజలు నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తూ దుర్గామాతకు ప్రత్యేక పూజలు చేయడం గొప్ప విషయం అన్నారు.సమాజంలో దైవ అనుగ్రహంతోనే మానవజాతి మనుగడ ఉంటుందని అభిప్రాయపడ్డారు.తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలు ఉట్టిపడే విధంగా విజయదశమి వేడుకలు ప్రజలు జరుపుకోవాలని సూచించారు.జమ్మి చెట్టు కొమ్మ పాలపిట్టల సాక్షిగా ప్రతి ఒక్క కుటుంబంలో ఆనందోత్సవాలు ఉండాలని కోరుకున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు.

# విజయదశమి అందరికి విజయాలు చేకూర్చాలి పాశం గోపాల్ రెడ్డి

**ప్రజా గొంతుక న్యూస్ గుర్రంపోడు**



విజయదశమి పండుగ పురస్కరించుకుని రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేస్తూ విజయదశమి అందరికీ అన్ని రంగాలలో విజయం చేకూర్చాలని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పాశం గోపాల్ రెడ్డి ఆకాంక్షించారు

శక్తికి ప్రతీకగా నిలిచే విజయాలను చేకూర్చే విజయదశమి పర్వదినోత్సవం అందరికి సుఖ సంతోషాలు కలిగించాలని ఆకాంక్షించారు.

# కేశిరెడ్డిపల్లి లో మహా అన్నదానం...

**దాత ఇమ్మడి చైతన్య - జితేందర్ రెడ్డి**
**ప్రజా గొంతుక**
**బచ్చన్నపేట మండలం**



బచ్చన్నపేట మండలంలోని కేసిరెడ్డి పల్లి బస్ స్టాండ్ వద్ద ప్రతిష్టించిన దుర్గామాత ఆలయం వద్ద సామాజిక సేవకులు, బీఆర్ఎస్ నాయకులు ఇమ్మడి చైతన్య – జితేందర్ రెడ్డి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. దుర్గామాత నవరాత్రి ఉత్సవాల సందర్భంగా వారు ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... అన్నదానం చేయడం ద్వారా తమకు సంతృప్తి లభిస్తుందని, ప్రతి ఒక్కరు సేవగుణం అలవర్చుకోవాలన్నారు. గ్రామ ప్రజలు సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మవారిని వెడుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అర్చకులు చండీశ్వర్, ఉదయ్ రెడ్డి, లెనిన్ రెడ్డి, రాధ – సత్యనారాయణ రెడ్డి, నిర్వహణ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.


# క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించిన సోమిరెడ్డి

**ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం**



జనగామ జిల్లా బచ్చన్నపేట మండలం పోచన్నపేట గ్రామంచదువుతోపాటు క్రీడ రంగాలలో యువత రాణించాలి అని,పోచన్నపేట గ్రామంలో క్రికెట్ టోర్నమెంట్ ను బిజెపి జిల్లా అధికారి ప్రతినిధి సద్ది సోమిరెడ్డి ప్రారంభించారు.పోచన్నపేట గ్రామంలో జరుగుతున్నటువంటి క్రికెట్ టోర్నమెంటును జిల్లా అధికార ప్రతినిధి సద్ది సోమిరెడ్డి గారు ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించడం జరిగినది. వారు మాట్లాడుతూ దేశాభివృద్ధి యువతతోనే అభివృద్ధి చెందుతుందని అన్నారు. ప్రతి ఒక్కరూ చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలని అన్నారు. ప్రపంచంలో అన్ని దేశాలతోటి భారత్ కూడా పోటీ పడుతుందని కాబట్టి యువకులు అద్భుతాలు దేశానికి ఆదర్శంగా నిలవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పలు గ్రామాల క్రీడాకారులు పాల్గొన్నారు.

# బసలచెరువు వాల్మీకి దేవాలయ నిర్మాణానికి విరాళం అందజేసిన...



**గ్రంథాలయ సంస్థచైర్మన్ నీలి శ్రీనివాసులు.**
**ప్రజా గొంతుక న్యూస్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ జోగులాంబ గద్వాల.**

ఏఐసిసికార్యదర్శి,అలంపూర్ మాజీ ఎమ్మెల్యే ఎస్ ఏ సంపత్ కుమార్ ఆదేశానుసారం గద్వాల మండలంబసలచెరువుగ్రామంలోనూతనవాల్మీకిదేవాలయనిర్మాణంకొరకుబసలచెరువుగ్రామం పెద్దలకు గద్వాల జిల్లా గ్రంథాలయసంస్థనూతనచైర్మన్,నీలి.శ్రీనివాసులు రూ10,016 గ్రామ పెద్దలకి అందజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలుమేకల.నరసింహులు, కృష్ణ, రాముడు, భీసన్న,మన్నె.పరశురాముడు,లక్ష్మీనారాయణ, నరేష్,చిన్నపరచరాముడునాయకులుగ్రామస్తులు పాల్గొన్నారు.

# వేముల శ్రీకాంత్ జ్ఞాపకార్థం రక్త దానం చేసిన స్నేహితులు

**ప్రజా గొంతుక ప్రతినిధి, డిండి :**




డిండి మండలం తవక్లాపూర్ గ్రామానికి చెందిన వేముల శ్రీకాంత్ ఇటీవలే చనిపోవడంతో ఆయన జ్ఞాపకార్థం మేరకు రక్తదానం చేసిన స్నేహితులు, స్నేహితులంతా కలిసి తవక్లాపూర్ గ్రామంలో ప్రైమరీ స్కూల్లో ఆవరణాలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసి ఎస్ ఎల్ ఎం ఎస్ హాస్పిటల్ బ్లడ్ బ్యాంక్ డాక్టర్ వేణు పర్యవేక్షణలో 65 మంది 13 లీటర్ల రక్తదానం చేశారు.శ్రీకాంత్ స్నేహితులు మాట్లాడుతూ శ్రీకాంత్ జ్ఞాపకార్థం రక్తదానం నిర్వహించామని అన్నారు శ్రీకాంత్ మా నుండి దూరమైన మేము ఆయనని ఆయన కుటుంబాన్ని ఎప్పుడు మరచి పోలేమని అన్నారు.ఆ కుటుంబానికి మేము ఎప్పుడు ఎల్లవేళలా అండగా ఉంటామని అన్నారు.ఈ కార్యక్రమంలో రాజు,నూనె, శమీద్, బాబర్, రమేష్, గణేష్, రమేష్, అరవింద్,వంశీ,వేంకటరమణ,పావని బావ చెల్లెలు పాల్గొన్నారు.

# మండల ప్రజలకు దసరా పండుగ శుభాకాంక్షలు

**ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం**



జనగామ జిల్లా బచ్చన్నపేట మండల ,ప్రజలకు కాంగ్రెస్ పార్టీ తరఫున జనగామ డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాపరెడ్డి ఆదేశాల మేరకు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నూకల బాల్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ మండల నాయకులు పాల్గొని శుభాకాంక్షలు ప్రజలకు తెలియజేశారు. దసరా పండుగ ప్రజలందరూ సంతోషంగా జరుపుకోవాలని, ప్రజలను కోరారు.దుర్గాష్టమి, మహర్నవమి, విజయదశమి పర్వదినాలను పురస్కరించుకుని ఏపీ, తెలంగాణ ప్రజలకు, ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు వారికి శుభాకాంక్షలు తెలిపారు.లోక కంఠకుడైన మహిషాసురుడిని జగన్మాత సంహరించినందుకు, చెడుపై మంచి సాధించిన విజయానికి, దుష్ట శక్తులపై దైవ శక్తుల గెలుపునకు ప్రతీకగా జరుపుకునే పండుగ దసరా అని, చెడు ఎంత దుర్మార్గమైనదైనా, ఎంత శక్తిమంతమైనదైనా... మంచితనాన్నే అంతిమ విజయం వరిస్తుందని పేర్కొన్నారు. ఆ జగన్మాత ఆశీస్సులతో ప్రజలంతా సుఖ శాంతులతో, సిరిసంపదలతో తులతూగాలని, ప్రతి ఒక్క కుటుంబానికి విజయాలు సిద్ధించాలని.ఆ కనకదుర్గమ్మ దీవెనలు, ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని ఆకాంక్షించారు. సీనియర్ పార్టీ నాయకులు జంగిటి విద్యనాథ్ ,అల్వాల ఎల్లయ్య, జిల్లా సందీప్, దాచేపల్లి నర్సింగరావు, గుర్రపు బాలరాజు, దిడిగా రమేష్, వేముల వెంకట్ గౌడ్ ,దాచేపల్లి రాజయ్య, దేవరకొండ రమేష్, అవధూత శ్రీనివాస్ కురాకుల రవి, చల్ల సంతోష్ రెడ్డి, మంగళపల్లి కృష్ణమూర్తి,రామకృష్ణ, గంధ మల్ల కిష్టయ్య, ఉప్పలయ్య, మహిళా నాయకురాలు కృష్ణవేణి మల్లేశం, గోపాల్ నగర్ గ్రామ శాఖ అధ్యక్షుడు గణపురం నగేష్ వల్లాల సత్యం, వద్ది ఎల్లయ్య ,చింతల కర్ణాకర్, పిట్టల రాములు, నీల నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# మండల ప్రజలకు దసరా పండుగ శుభాకాంక్షలు

**ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం**

దుర్గాష్టమి, మహర్నవమి, విజయదశమిని పురస్కరించుకుని బచ్చన్నపేట మండల ప్రజలకు, బిఆర్ఎస్ పార్టీ నాయకులకు బిఆర్ఎస్ పార్టీ బచ్చన్నపేట మండల కోఆర్డినేటర్ ఫిరోజ్ దసరా శుభాకాంక్షలు తెలిపారు. లోక కంఠకుడైన మహిషాసురుడిని జగన్మాత సంహరించినందుకు, దుష్ట శక్తులపై దైవ శక్తుల విజయానికి ప్రతీకగా మహిషాసుర మర్ధిని అవతారం లో ఈ పండుగ నేడు మనం జరుపుకుంటున్నామని పేర్కొన్నారు. దుర్గామాత ఆశీస్సులతో ప్రజలంతా సుఖ శాంతులతో, సిరి సంపదలతో కలిగి ఉండాలని ప్రతి ఒక్కరి జీవితాల్లో విజయాలు కలిగేలా దుర్గామాత ఆశీస్సులు ఎల్లప్పుడు ఉండాలని ఆయన ఆకాంక్షించారు. .



# కార్యకర్తల కుటుంబాలకు మండల అధ్యక్షుడి పరామర్శలు





**ప్రజా గొంతుక /బచ్చన్నపేట మండలం**

జనగామ జిల్లా బచ్చన్నపేట మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకుడు మంచాల వెంకటయ్య అనారోగ్యంతో మృతి చెందడంతో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నూకల బాల్రెడ్డి ఆధ్వర్యంలో మండల నాయకులు వెళ్లి పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి మనో ధైర్యాన్ని నింపారు.గోపాల్ నగర్ గ్రామంలోగత కొన్ని రోజుల క్రితం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పస్తం పోశయ్య భార్య మృతి చెందడంతో వారి ఇంటికి వెళ్లి వారిని పరామర్శించి మనోధైర్యాన్ని నింపారు. ఈ సందర్భంగా సీనియర్ పార్టీ నాయకులు జంగిటి విద్యనాథ్ ,అల్వాల ఎల్లయ్య, జిల్లా సందీప్, దాచేపల్లి నర్సింగరావు, గుర్రపు బాలరాజు, దిడిగా రమేష్, వేముల వెంకట్ గౌడ్ ,దాచేపల్లి రాజయ్య, దేవరకొండ రమేష్, అవధూత శ్రీనివాస్ కురాకుల రవి, చల్ల సంతోష్ రెడ్డి, మంగళపల్లి కృష్ణమూర్తి,రామకృష్ణ, గంధ మల్ల కిష్టయ్య, ఉప్పలయ్య, మహిళా నాయకురాలు కృష్ణవేణి మల్లేశం, గోపాల్ నగర్ గ్రామ శాఖ అధ్యక్షుడు గణపురం నగేష్ వల్లాల సత్యం, వద్ది ఎల్లయ్య ,చింతల కర్ణాకర్, పిట్టల రాములు, నీల నవీన్ తదితరులు పాల్గొన్నారు.

